# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 204 | ఆదివారం 15-12-2024 | పేజీలు : 8 | వెల-6




# రైతుల ఢిల్లీ ఛలో లో ఉద్రిక్తత




శంభు సరిహద్దులో మరోసారి ఉద్రిక్త వాతావరణం

రైతుల 'ఢిల్లీ ఛలో'ను అడ్డుకున్న భద్రతా సిబ్బంది

రైతులను చెదరగొట్టేందుకు బాష్పవాయు ప్రయోగం

2లో

## అద్వానీకి అస్వస్థత..



భారత మాజీ ఉప ప్రధాని, బీజేపీ కురువ ృద్ధుడు ఎల్. కె అద్వానీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో శనివారం ఉదయం అద్వానీని ఆయన కుటుంబ సభ్యులు అపోలో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అద్వానీ ఆరోగ్యం నిలకడగానే ఉందని సమాచారం. అద్వానీ వయసు ప్రస్తుతం 97 సంవత్సరాలు. వ ృద్ధాప్యం కారణంగా ఆయన పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు.

రెండు నెలల క్రితం కూడా అద్వానీ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరారు. ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స తీసుకున్నారు. కాగా, అద్వానీ అస్వస్థతకు గురయ్యారని తెలియడంతో బీజేపీ శ్రేణులు, ఆయన అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అద్వానీ తొందరగా కోలుకోవాలని ప్రార్థనలు చేస్తున్నారు.

## మరోసారి ర్యాలీ నిలిపివేత

కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు పలు డిమాండ్ల సాధనే లక్ష్యంగా రైతులు శనివారం పునఃప్రారంభించిన 'ఛలో ఢిల్లీ' ర్యాలీలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. రైతుల పాదయాత్రను భద్రతా సిబ్బంది అనుమతించలేదు. హర్యానా-పంజాబ్ సరిహద్దులో రైతులను చెదరగొట్టేందుకు హర్యానా పోలీసులు టియర్ గ్యాస్, వాటర్ ఫిరంగులను ప్రయోగించారు. ఈ పాదయాత్రలో 101 మంది రైతులు పాల్గొనగా దాదాపు 10 మంది రైతులు గాయపడ్డారు. దీంతో మరోసారి 'ఛలో ఢిల్లీ' యాత్రను నిలిపివేస్తూ రైతులు నిర?యించుకున్నారు.

కాగా, కాంగ్రెస్ నేత, మాజీ రెజ్లర్ బజరంగ్ పునియా శంభు సరిహద్దులో రైతులను కలిసి మాట్లాడారు.

# సరికొత్త రికార్డు సృష్టించిన టీడీపీ పార్టీ



-మిగతా 2లో

టీడీపీ సభ్యత్వ నమోదుపై సీఎం చంద్రబాబు నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో నిలిచాయని ఆయన చెప్పారు.

అమరావతి ప్రతినిధి పల్లె వెలుగు

రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో నిలిచాయి. 73 లక్షల మందిలో 85 వేల మంది తెలంగాణ ప్రజలు సభ్యత్వం పొందారు. అయితే ఈ కార్యక్రమంపై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం నాడు సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పెద్దఎత్తున సంక్షేమం, అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు, టీడీపీ పార్టీపై ప్రజల్లో అభిమానం పెరిగిపోయింది. ఈ మేరకు అక్టోబర్ 26 నుంచి చేపట్టిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సరికొత్త రికార్డులు నమోదు చేసింది. టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారి సంఖ్య ఏకంగా 73 లక్షలకు చేరింది. సరికొత్త రికార్డుతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నిండి పోయింది.రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు సభ్యత్వ నమోదులో స్థానంలో నిలిచాయి.

## పోరంకిలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుక

హాజరైన సీఎం చంద్రబాబు

ఎన్టీఆర్ నటించిన తొలి చిత్రం మనదేశం విడుదలై 75 ఏళ్లు

అత్యంత ఘనంగా సినీ వజ్రోత్సవ కార్యక్రమం 2లో

తారకరామం-అన్న గారి అంతరంగం పుస్తకావిష్కరణ




విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు సినీ వజ్రోత్సవ వేడుకను క ృష్ణా? జిల్లా పోరంకిలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్టులుగా ఏపీ సీఎం చంద్రబాబు, భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరయ్యారు. సీనియర్ నటి జయప్రద, నటుడు క ృష?ంరాజు అర్ధాంగి శ్యామల, సీనియర్ నిర్మాతలు కేఎస్ రామారావు, డి. సురేశ్ బాబు తదితర సినీ రంగ ప్రముఖులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.


## అల్లు అర్జున్ అరెస్ట్ పై ఆర్జీవీ ఏమన్నారంటే?



అల్లుఅర్జున్ అరెస్ట్ పై ఆర్జీవీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ మేరకు అధికారులను ప్రశ్నిస్తూ పోస్టు పెట్టారు. పుష్కరాలు, బ్రహ్మోత్సవాల తోపులాటలో భక్తులు చనిపోతే దేవుళ్లను అరెస్టు చేస్తారా? ఎన్నికల ప్రచారాల తొక్కసలాటలో ఎవరైనా మరణిస్తే

2లో

## ఏపీలో ఇళ్లు లేని పేదలకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం




ఏపీలో అర్హులైన పేదలకు త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వను న్నట్లు సీఎం చంద్రబాబు నిన్న కలెక్టర్ల సమావేశం లో ప్రకటించారు. '2029 నాటికి అర్హులందరికీ ఇళ్లు నిర్మి స్తాం. స్థలాలు లేని పేదలకు పట్టణా ల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు మంజూరు చేస్తాం. ఇళ్ల నిర్మాణానికి ఎస్సీలు, చేనేతలకు అదనంగా రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75వేలు ఇస్తాం. వైసీపీ వదిలేసిన నిర్మా ణాలనూ పూర్తి చేస్తాం' అని సీఎం స్పష్టం చేశారు.

## త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ: భట్టి



ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క

దీనిలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలకు వెళ్లిన భట్టి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను 2లో

ప్రారంభించిన డిప్యూటీ సీఎం

నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు.

## డోకిపర్రు వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం

ఆలయాన్ని కృష్ణారెడ్డి దంపతులు బాగా అభివృద్ధి చేశారని ప్రశంస

బీపీఎల్ కుటుంబాలకు చేయూతనివ్వాలని మేఘా కృష్ణారెడ్డిని కోరిన సీఎం

తోడ్పాటునందించేందుకు ముందుకొచ్చిన కృష్ణారెడ్డి







కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న చంద్రబాబుకు వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ క ృష?రెడ్డి దంపతులు స్వాగతం పలికారు.

అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు సీఎం చంద్రబాబును ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయం నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

-మిగతా2లో

# రైతుల 'ఢిల్లీ ఛలో 'లో ఉద్రిక్తత..

రైతులను అడ్డుకోవడం లేదని చెబుతూనే బాష్పవాయువు ప్రయోగిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. శంభు సరిహద్దును పాకిస్థాన్ సరిహద్దులా వ్యవహరిస్తున్నారని, రైతు నేతలు ఢిల్లీ వెళ్లి నిరసన తెలిపేందుకు అనుమతి తీసుకోవాలా అని ప్రశ్నించారు.

డిసెంబరు 6న రైతులు 'ఛలో ఢిల్లీ' నిరసన ర్యాలీ మొదలుపెట్టారు. అయితే శంభు సరిహద్దులో పోలీసులు అడ్డుకుంటున్నారు. డిసెంబరు 6, 8 తేదీలలో కూడా రైతులను భద్రతా సిబ్బంది అనుమతించలేదు. దీంతో ఇవాళ మరోసారి ప్రయత్నించారు.

# పోరంకిలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుక...

ఎన్టీఆర్ తొలి చిత్రం 'మనదేశం' విడుదలై 75 ఏళ్లయిన సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ అండ్ వెబ్ సైట్ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. 'తారకరామం-అన్న గారి అంతరంగం' అనే పేరుతో ఈ కమిటీ ఓ పుస్తకం కూడా రూపొందించగా... నేటి కార్యక్రమంలో ఆ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు.

కాగా, ఎన్టీఆర్ తొలి చిత్రానికి నిర్మాతగా వ్యవహరించిన కృష?వేణి కూడా ఈ కార్యక్రమానికి హాజరవడం విశేషం.

# అల్లు అర్జున్ అరెస్ట్ పై ఆర్జీవీ ఏమన్నారంటే?

**రాజకీయ నాయకులని అరెస్టు చేస్తారా?**

సినిమాల ప్రీ-రిలీజ్లో ఎవరైనా చనిపోతే హీరోహీరోయిన్లను అరెస్టు చేస్తారా?

భద్రత ఏర్పాట్లను పోలీసులు, నిర్వాహకులు తప్ప హీరోలు, నాయకులు ఎలా కంట్రోల్ చేస్తారు.

# దోకిపర్రు వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు

'వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని కృషా?రెడ్డి దంపతులు బాగా అభివృద్ధి చేశారు. స్వరా?ంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్లో పేదరిక నిర్మూలనకు గురించి ప్రస్తావించాం. 2047 నాటికి ప్రపంచంలో భారతదేశం, దేశంలో ఏపీ అగ్రభాగాన ఉంటాయి. జమిలి విధానంలో భాగంగా దేశంలో ఎన్నికలన్నీ ఒకసారి జరిగితే అభివృద్ధి చేసుకోవడానికి ఎక్కువ సమయం ఉంటుంది. మూడు నెలలకు ఒకసారి దేశంలో ఎన్నికలు జరుగుతూ ఉంటే పాలకులు ఎన్నికల కోసమే పని చేయాల్సి ఉంటుంది.' అని సీఎం అన్నారు.

పీ4 విధానంలో భాగంగా గుడ్లవల్లేరు మండలంలోని బీపీఎల్ కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు చొరవ తీసుకోవాలని కృషా?రెడ్డికి సీఎం చంద్రబాబు సూచించారు. అందుకు కృషా?రెడ్డి అంగీకరించారు. ప్రతి జిల్లా, ప్రతి మండలం, ప్రతి గ్రామంలోని పేదలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు పారిశ్రామికవేత్తలు తోడ్పాటునందించాలని పిలుపునిచ్చారు.

# త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ: భట్టి

ఈ సందర్భంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాలుగా మెస్, 16 సంవత్సరాలుగా కాస్మోటిక్స్ ఛార్జీలలో పెరుగుదల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. అలాగే త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు.

# అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు

**నాగర్‌కర్నూల్ టౌన్, పల్లె వెలుగు** జిల్లా కేంద్రంలో శనివారం ధ ర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆభరణాలు ఊరేగిం పు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్పస్వామి తిరు ఆభరణాలు, అభిషేక విగ్రహంతో పాటు కలశాన్ని బాజాభజంత్రీల తో పురవీధుల గుండా ఊరేగిస్తూ హౌసింగ్ బోర్డుకాలనీ అయ్యప్ప దేవాలయానికి కనుల పండువగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. కార్యక్ర మంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సుందర్ గురుస్వామి, ప్రధాన కర్యాదర్శి ఖానాపురం ప్రవీణ్, కోశాధికారి సురేష్, ఆలయ అర్చకులు విజయ్‌శాస్త్రి, గురుస్వాములు జగన్మోహన్, తిరుపతయ్య, సుదర్శన్, శివ, లక్ష్మణ్, అనిల్, పరమేశ్వర్, ఉప్పల శ్రీను, నరేష్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఘనంగా హనుమాన్ మాలధారణ ఇరుముడి**

**అచ్చంపేటటౌన్ :** అచ్చంపేట పట్టణంలోని గోకుల్‌నగర్ పెద్దమ్మగుడి ఆలయంలో ఘనం గా హనుమాన్ మాలధారణ ఇరుముడి కార్య క్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. 30 మంది హనుమాన్ మాలధారణ స్వాము లు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అమ్రాబాద్ మండలం మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి ఆలయంలో మాలవితరణ చేయనున్నట్లు స్వాములు తెలిపారు. నాయకులు రామనాథం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

**కొనసాగుతున్న పూజలు**

**కొల్లాపూర్ :** కొల్లాపూర్ మండలం రామా పురం గ్రామంలో రెండో రోజు వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శనివా రం ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృషా?రావు దర్శిం చుకుని పూజలు చేశారు. ఆదివారం అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణా నికి భక్తులు తరలివస్తారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నల్లవెల్లి చంద్రయ్య, కొమ్మ రాజు, ఆకునమోని రాము యాదవ్, ఎల్ఐసీ నాగరాజు, నల్లవెల్లి రామస్వామి, కొమ్మ గోపాల్, రామస్వామి పాల్గొన్నారు.



# సరికొత్త రికార్డు సృష్టించిన టీడీపీ పార్టీ..

సభ్యత్వ నమోదుపై సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కష్టపడి పని చేసిన నేతలను ముఖ్యమంత్రి అభినందించారు. కేడర్ పనితీరుపై చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ మేరకు టీడీపీ నేతలతో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రతి నలుగురిలో ఒకరు టీడీపీ సభ్యత్వం తీసుకునేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని చెప్పారు. సభ్యత్వ నమోదుతో బలమైన టీడీపీ ఆర్మీని తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారికి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు వారిని ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా కార్యకర్తలను ఆర్థికంగా పరిపుష్టి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అలా చేయడం ద్వారా భవిష్యత్తులో వారు పార్టీకి బలమైన కార్యకర్తలుగా మారుతాయని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

మరోవైపు ప్రజలకు, పార్టీకి సేవ చేయకుండా ఏళ్లపాటు పార్టీలో కొనసాగుతున్న వారిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. అలాంటి నేతలు పదవులు కావాలని అడగడం ఏమాత్రం సరికాదని సీఎం చంద్రబాబు అన్నారు. కష్టపడందే ఏదీ రాదనే విషయం ప్రతీ ఒక్కరూ గ్రహించాలని పార్టీ సూచించారు.

కొందరు ఎమ్మెల్యే అయిపోయామనో, పదవులు వచ్చేశాయనో పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రైనా, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు ఏది వచ్చినా అది కేవలం పార్టీ వల్ల మాత్రమే వచ్చాయనే విషయాన్ని నేతలు దృష్టిలో పెట్టుకోవాలని స్పష్టం చేశారు.

# రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది: ప్రధాని

**రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకే కాంగ్రెస్ ప్రయత్నించిందని విమర్శ**

**మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు సూర్తీగా నిలిచిందన్న ప్రధాని**

**ఈ దేశాన్ని ఒక కుటుంబం 55 ఏళ్లు పాలించిందన్న మోదీ**

**ఆ కుటుంబం రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు ప్రయత్నించిందని విమర్శ**

మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. భిన్నత్వంలో ఏకత్వం అనే భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా లోక్ సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు సూర్తీగా నిలిచిందన్నారు.

రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ ఎన్నో విధాలుగా ప్రయత్నించిందని విమర్శించారు. రాజ్యాంక శక్తి, ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నాయన్నారు. తమ పరిపాలనను చూసి ప్రజలు తమకు వరుసగా అవకాశాలు ఇస్తున్నారని తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు అండగా ఉంటామన్నారు. ఈ దేశాన్ని ఒక కుటుంబం 55 ఏళు పాలించిందని, ఆ కుటుంబమే ఈ దేశానికి ఎన్నో విధాలుగా నష్టం చేసిందన్నారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖ రాశారని పేర్కొన్నారు. ఆయన తప్పు చేస్తున్నాడని బాబూ రాజేంద్ర ప్రసాద్ చెప్పారని వెల్లడించారు.

కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారని మోదీ అన్నారు. ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులను కాలరాశారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మందిని జైళ్లకు పంపించారని, కోర్టుల నోరు, పత్రికల గొంతు నొక్కేశారన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక కుట్రలు చేశారని ధ్వజమెత్తారు. సోనియా గాంధీ కీలక నిర?యాలు తీసుకునేవారని మాజీ ప్రధాని మన్మోహన్ అన్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనకు ఈ వ్యాఖ్యలే నిదర్శనమన్నారు.

**అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర**

మన దేశ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యత దక్కాలన్నారు. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని తెలిపారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలన్నారు. ప్రజల మధ్య




ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ గొప్ప విధానమని ప్రధాని అన్నారు. కొంతమంది స్వార్థపరుల వల్ల స్వాతంత్ర్యం వచ్చాక మనం అనేక కష్టాలు పడ్డామన్నారు.

బానిసత్వంలో ఉన్నవాళ్లు మన దేశ అభివృద్ధికి ఆటంకం కలిగించారని ఆరోపించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారని విమర్శించారు. పేదలు ఉపాధిని వెతుక్కుంటూ వివిధ ప్రాంతాలకు వెళ్తారని అందుకే వన్ నేషన్ వన్ రేషన్ కార్డు విధానాన్ని తీసుకొచ్చామన్నారు. మన రాజ్యాంగం అన్ని భాషలను గౌరవించిందన్నారు. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం ఏర్పడుతుందన్నారు.

# యాభై వసంతాల అరుణోదయం

ఏభై ఏళ్లు ఆషామాషీ కాదు, అది ఒక మైలురాయి. సంస్థని ప్రారంభించినవారు, ఆ సంస్థని నడిపినవారు, నేటిదాకా దానికొక ఆలంబనగా నిలిచిన వ్యక్తులు, శక్తులు ఎవరైనా వారికి అభినందనలు తెలపవలసిందే. ఇదొక విలువైన సందర్భే. సమాజానికి అవసరమైన వేడుక. 50 ఏళ్ళ పండగ %--% గతాన్ని మననం చేసుకుంటూ, భవిష్యత్తును తీర్చిదిద్దే ఆవశ్యకత. ప్రజా జీవితంలో, సాంస్కృతిక, రాజకీయ, సామాజిక రంగంలో అది ఒక కొండగుర్తు. కొన్ని విజయాలు, మరికొన్ని ప్రయత్నాలు ఏవైనా గాని వాటిని పాఠాలుగా ఆత్మ విమర్శతో ముందడుగు వేయడానికి ఉపయోగపడే ఇంధనం వంటిది ఏభైయవ వసంతం.

అనేక ప్రజా సమూహాలు కలగలిసిన సంస్థ గురించి ఆలోచించినప్పుడు ఏభై ఏళ్ళ కాలం పెద్దదే. దీనిని చాలా మంది గుర్తిస్తారు. ఒక మహోత్సవంగా జరపాలని ఆశిస్తారు. ఏభ్కై ఏళ్ళ సందరాన్నీ 'స్వరో?త్సవాలు' అంటారు. ఆ పదాన్ని ఇష్టపడనివారు 'సింపుల్'గా 50 ఏళ్ళు అంటారు. పండగ అనో, వేడుక అనో అంటారు. అరుణోదయ మాత్రం '50 వసంతాల సభలు' అంటున్నది. ప్రజలకు సంబంధించిన ఏ సంస్థ అయినా 50 ఏళు ్ళ పూర్తి చేసుకోవడం పండగే. ముఖ్యంగా ఇప్పుడున్న పరిస్థితులలో.. ప్రజల కోసమే పుట్టిన సంస్థ ప్రజల చ్కైతన్యంలో భాగమై ప్రజా జీవితాల కోసం కంకణబద్ధమైన ఆలోచనలను వెదజల్లుతూ నిలబడడం ప్రజావిజయంగా భావించాలి.

1974 ఏప్రిల్ 14న పలు సంప్రదింపులతో జంపాల చంద్రశేఖర ప్రసాద్ చొరవతో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మే 12, 1974న లాంఛనంగా ఏర్పడింది. చలపతి, కానూరి వంటివారు, తదనంతరం గొప్ప కవిగాయక సుప్రసిద్ధుల నిర్వాహణతో దూసుకుపోయింది. ఎన్ని అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా కదం తొక్కుతూ, పదం పాడుతూ పోదాం ముందుకే... అంటూ తన ప్రయాణం సాగించింది. ఈ ప్రస్థానంలో ఎంతో మంది కవిగాయకులు, కళాకారులు ఎన్నో ఆంక్షలు ఎదుర్కొన్నారు, జ్కెళ్ళకు వెళ్ళారు. ప్రజా కళారంగాన్ని ఉవ్వెత్తున ఉద్యమంగా, ఉద్యమాలకు బాసటగా నిలిపారు. వామపక్ష భావాలతో భూమి, భుక్తి, గూడు కోసం వర్గపోరాటాలను రాశిలోనూ, వాసిలోనూ తీర్చిదిద్దారు. ఈ క్రమంలో ఎందరో అమరులయ్యారు. గత ప్రభుత్వం హయాంలో కూడా అరుణోదయ కళాకారులను వేధింపులకు గురి చేశారు. సాంస్కృతిక సంస్థ కార్యాలయానికి తాళాలు వేశారు. కళాకారుల మీద కేసులు పెట్టారు. అయినా ప్రజల కోసం ప్రజాబాణీలను, ప్రజా సంగీతాన్ని ఆసరా చేసుకొని ప్రజల మధ్య రాగాల్కె, బాణీల్కె, గానాల్కె కళారూపాల్కె తమవంతు పాత్ర పోషించారు.

ప్రజలకు దూరమైన భావాలూ, జీవితాలూ, రాజకీయాలూ కాకుండా వారిని కేంద్రంగా చేసుకుని వారి సమస్యల కోసం వారు నిలిచిన నేలలోంచి నిలబడి కళారూపాలను సృష్టించడంలో అరుణోదయ తనద్కైన ముద్ర వేసింది. ముఖ్యంగా కుల, వర్గ పోరాటాలను ఎజెండాపైకి తేవడంలోనూ, ఆ అంశాలను సాహిత్యంలో, కళల్లో, కళారూపాలలో ప్రదర్శించిన అరుణోదయ ముందు నిలిచింది.

నిజానికి విద్యార్థి సంఘాలు, అరుణోదయ సంస్థలు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. ఐక్య సాంస్కృతిక కార్యాచరణ అవసరం ప్రజలు గుర్తించారు. కానీ ఎలాంటి రాజకీయ, నిర్మాణ సమస్యల వల్ల ఐక్యం కాలేకపోయాయో తెలియదు. కానీ, సాంస్కృతిక పోరాటం మాత్రం తీవ్రంగా చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. నిజానికి దేశీయ ప్రజాస్వామ్యం అభివృద్ధి చెంది, ఆయా ప్రజలలో ఐక్యత తీసుకురావాల్సి వుండగా గ్రూపులు, పార్టీలు విడనాడి ప్రజలను విడదీయడం జరుగుతుంది. కులాన్ని గుర్తించని ప్రగతిశీల రాజకీయవాదం ఎంత గొప్పద్కైనా ప్రజలను కలిపే ప్రయత్నాలలో, ఆలోచనలలో వెనుకబడిపోయారు. వివిధ వర్గాల, కులాల, ఉపకులాల మధ్య గల చిన్న చిన్న వైరుధ్యాలను రూపుమాపలేని విధంగా ప్రణాళికలను తయారు చేసుకున్నారు. ఒకవైపు కుల, మత భావన, ఆధిపత్యం సజావుగా కొనసాగుతుంటే ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చేదెవరు?

ప్రజల సాంస్కృతిక రూపాలు, కళారంగాన్ని, శ్రమ సాంస్కృతిక రంగాన్ని పట్టించుకోకపోవడం ఎందువల్ల జరుగుతోంది? ఇలాంటి చాలా ప్రశ్నలకు ప్రజలకు జవాబు లభించడం లేదు. అందుకే ఈ సంక్లిష్ట సమయంలో సాంస్కృతిక రంగంపై పెనుభారం పడింది. ఈ పరిస్థితులను అర్థం చేసుకుంటూ ఒక్కో సమస్యను ప్రజలకు విడమరుస్తూ అనేక వేదికల మీద వాటిని ప్రచారం చేస్తున్న అరుణోదయ కళాకారులను అభినందించవలసిందే. ఈ సంస్థను విమలక్క తన భుజస్కంధాలపై మోస్తూ భారమైనప్పటికీ ఆగకుండా సాగుతున్నందుకు అభినందించాలి.

విశాల హృదయంతో ప్రజా సమూహాలను వారి సమస్యల పరిష్కారానికి వారినే సిద్ధం చేయాలి. అలాంటి కృషిని అరుణోదయ కొంత చేయగలుగుతున్నందుకు సంతోషించాలి. సాంస్కృతిక కళారంగం తల్లిలా ప్రజలను చేరదీయాలి. రాజకీయ రంగం చేసే పనికన్నా ఎక్కువ శ్రమపడాలి. రాజకీయ పదజాలం ఎక్కువగా ఉపయోగించడం పాత పద్ధతి. కవిత్వం, గానం, గీతం వంటి వాటిని జీవితాల్లోంచి వెలికి తీసి ప్రజల భాషలో వినిపించాలి. ఏ నిర్మాణానికి అయినా ఒక లక్ష్యం వుంటుంది. దాని లక్ష్యాల కోసం అది పనిచేస్తుంది. ఆ స్వేఛను ఇతర వేదికలవారు హరించకూడదు. తాము చేయవలసిన పనిని ఇతరులు చేయాలని చెప్పడం సరైనది కాదు.

అరుణోదయ తన పాత ప్రణాళికను మరింత లో చూపుతో ఇతర ప్రగతిశీల సంస్థల కన్నా గుణాత్మకంగా కొత్త చూపుతో తీసుకురావాలని ఆశ. కుల సమస్యను గుర్తించ నిరాకరించిన సంస్థలు కుల సమస్యను రూపుమాపలేవు. అందుకే అరుణోదయ మీద ఆ భారం వుంది. దానిని తమ సుదీర్ఘ కాలపు అనుభవం, ప్రత్యక్ష పరిశీలన, అన్ని కులాల కళాకారులతో కలిసిపోయి ఐక్యంగా పనిచేసే తీరు భవిష్యత్తులో మార్గదర్శి కావాలి. మన దేశంలోని కుల సమస్య, దోపిడీ, ప్రజాస్వామ్య భావాలను క్రమ విధానంలో పెంచి పోషించే ఆలోచనల దిశగా ప్రయాణించాలి. పాత సమస్యలను కొత్త ఆలోచనలతో కొత్త ఎత్తుగడలతో ఎదుర్కోవడం అవసరం. అరుణోదయ ఈ విషయంలో ఆగకుండా తన ప్రయాణం కొనసాగిస్తోంది. అందుకు 50 ఏళ్ళ సభలు జరుపుకుంటున్న సందర్భేలో అరుణోదయకు అభినందనలు.

# తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకునేది ఎప్పుడో తెలుసా

**తిరుమల,పల్లె వెలుగు** వైకుంఠ ఏకాదశి పర్వదినం కోసం టీటీడీ (%ఋణ%) అన్ని ఏర్పాట్లు చేస్తోంది. వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున తిరుమల శ్రీవారి ఆలయంలో (%ఱతీబఝశ్రీఖ ంవఎజూశ్రీవ%) భక్తులు వైకుంఠ ద్వారం గుండా ప్రవేశించి స్వామి వారిని దర్శించుకుంటారు. 2025, జనవరి 10వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినం రాబోతోంది. ఆరోజు వైకుంఠ ద్వార ప్రవేశం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఈ ద్వారం గుండా ప్రవేశించి బయటకు వస్తే స్వర్గలోక ప్రాప్తి లభిస్తుందనేది భక్తుల ప్రగాఢ నమ్మకం. గతంలో వైకుంఠ ఏకాదశి గడియల్లో రెండు రోజులు మాత్రమే ఈ ద్వారాలు తెరవడంతో కొంతమందికి మాత్రం వైకుంఠ ద్వార ప్రవేశం లభించేది. ఆ తరువాత పది రోజుల పాటు వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచడం ద్వారా సామాన్య భక్తులకు కూడా ఉత్తరద్వార దర్శన భాగ్యాన్ని కలిగించింది టీటీడీ.

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జనవరి 10వ తేదీ వేకువజామున శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారాలు తెర్చుకోనున్నాయి. జనవరి 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాన్ని టీటీడీ కల్పించనుంది. వైకుంఠ ద్వార దర్శనం నేపథ్యంలో10 రోజుల పాటు శ్రీవారి ఆలయంలోని ప్రత్యేక దర్శనాలన్నింటిని టీటీడీ రద్దు చేసింది. వైకుంఠ ద్వారా దర్శనం కోసం ముందస్తుగా ఆన్‌లైన్‌లో దర్శనం టిక్కెట్లు జారీ చేసింది టీటీడీ. ఆఫ్ లైన్‌లో జారీ చేసిన టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే దర్శనాలకు టీటీడీ అనుమతించనుంది.

జనవరి 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు టోకెన్లు లేని భక్తులను తిరుమలకు అనుమతించినప్పటికీ.. శ్రీవారి దర్శనం చేసుకునే అవకాశం ఉండదని టీటీడీ ప్రకటించింది. చంటి బిడ్డలు,వ ృద్ధులు, దివ్యాంగులు, రక్షణ శాఖ, ఎన్ఆర్ఐ మొదలైన ప్రత్యేక దర్శనాలు పది రోజుల పాటు రద్దు కానున్నాయి. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా పది రోజుల పాటు



వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా తిరుమల తిరుపతి దేవస్థానం రద్దు చేసింది. గోవిందమాల ధరించిన భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవని టీటీడీ ప్రకటించింది. భక్తులకు కేటాయించిన టైంస్లాట్ ప్రకారమే క్యూలైన్ల వద్దకు రావాలని భక్తులకు దేవస్థానం విజ్ఞప్తి చేసింది. మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లు, మాజీ చైర్మన్‌లను వైకుంఠ ఏకాదశి రోజున దర్శనం రద్దు చేసిన టీటీడీ.. వారికి 11వ తేదీ నుంచి 19వ తేది వరకు దర్శనానికి అనుమతి ఇచ్చింది.

**వైకుంఠ ద్వార దర్శన విశిష్టత..**

పురాణాల ప్రకారం వైకుంఠంలో శ్రీమహావిషు?వుకు ఒక రోజు అంటే భూలోకంలో ఒక సంవత్సరం అని అర్థం. అదేవిధంగా అక్కడ పగలు 12 గంటలు ఇక్కడ 6 నెలలు ఉత్తరాయణం, రాత్రి 12 గంటలు ఇక్కడ 6 నెలలు దక్షిణాయణం. వైకుంఠంలో తెల్లవారుజామున 120 నిమిషాలు భూలోకంలో 30 రోజులతో సమానం. దీన్ని ధనుర్మాసంగా పిలుస్తున్నాం. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో 40 నిమిషాలు శ్రీమహావిషు?వు.. దేవతలకు, ఎిలీషులకు దర్శనమిస్తారు. ఇది వైకుంఠంలో ఆ కాలమానం ప్రకారం ప్రతిరోజు జరిగే ప్రక్రియ. భూలోకం కాలమానం ప్రకారం సంవత్సరంలో ఒకసారి జరిగే ప్రక్రియగా కనిపిస్తుంది. ఈ 40 నిమిషాలు భూలోకంలో 10 రోజులకు సమానం కాబట్టి వైషో?దేవాయాలలో ఈ 10 రోజులలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటే శ్రీమహావిషు?వును ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్న భాగ్యం కలుగుతుంది అనేది నమ్మకం. కాబట్టి వైకుంఠ ద్వార దర్శనం ఈ 10 రోజులలో ఏరోజు చేసుకున్నా అన్ని రోజులూ సమానమే అని టీటీడీ ఓ ప్రకటనలో వెల్లడించింది.

## వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు పోలీసుల షాక్..



ఆంధ్రప్రదేశ్‌లో సంకీర? ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ నేతలపై అనేక కేసులు నమోదు కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు టెక్కలి పోలీసులు షాక్ ఇచ్చారు. విచారణకు హాజరుకావాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు 41ఏ నోటీసులు జారీ చేసింది. తాజాగా దువ్వాడ శ్రీనివాస్‌పై జనసేన కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పవన్ కళ్యాణ్‌పై దువ్వాడ శ్రీనివాస్ తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో స్పందించిన పోలీసులు.. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దువ్వాడ శ్రీనివాస్‌కు నోటీసులు జారీ చేశారు.

అయితే నోటీసులపై స్పందించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్.. ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా తాను భయపడేది లేదన్నారు. టీడీపీ సంకీర? ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేన కార్యకర్తలు దౌర్జన్యానికి పాల్పడ్డారని, వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తన కారుకు కూడా నిప్పంటించారని, చంపేస్తామని బెదిరించారని వ్యాఖ్యానించారు. జనసేన కార్యకర్తల ఆగడాలపై తాను పోలీస్ స్టేషన్‌లో సాక్షాలతో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడంపై దువ్వాడ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం చేసిన వ్యాఖ్యలకు పోలీసులు ఇప్పుడు 41ఏ నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దువ్వాడ శ్రీనివాస్ ఎద్దేవా చేశారు.

## విజయవాడలో మెగా జాబ్ మేళా



**విజయవాడ, ,పల్లె వెలుగు** నిరుద్యోగులు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు (%+ఖఅఖుఋఖుతీఖుఎ మీూా ఁఖతీశ్రీఖస్త్రుఖఎఃఖు ఎవఅన్ఖ్తీఖు%) అన్నారు. ఎనికెపాడులో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో శనివారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వ పాలనలో ఉద్యోగులు కూడా నిరుద్యోగులుగా మారిపోయారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో యువత గంజాయి బారిన పడ్డారన్నారు. జగన్ తన పాలనలో రాజకీయ నిరుద్యోగులకు మాత్రమే ఉపాధి కల్పించారని విమర్శించారు.

“నేను కేడీసీసి బ్యాంకును అభివ ృద్ధి చేస్తే అప్పటి ముఖ్యమంత్రి జగన్ నన్ను ఎందుకు చైర్మన్ బాధ్యతల నుంచి తప్పించారు” అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, కార్పొరేట్ కంపెనీల ఏర్పాటుపై ప్రభుత్వం ద ృష్టి సారించిందన్నారు. చంద్రబాబు సర్కార్ ఏర్పడిన తరువాత మల్లవల్లి ఇండస్ట్రియల్ కారిడార్‌కు పునర్జీవం పోశారన్నారు. నాడు జగన్ ప్రభుత్వం పేరు చెబితేనే పరిశ్రమలు పారిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మెగా జాబ్ మేళాలో 50 కంపెనీలు పాల్గొని ఉద్యోగ కల్పనకు అవకాశాలు కల్పించారని తెలిపారు. సింగ్‌నగర్‌లో వరదలు వస్తే ఏ వైసీపీ నాయకులైన వచ్చారా అని డిగారు. “చంద్రబాబు మా మీద పోటీ చేసి గెలువు అని సవాల్ విసిరిన నాయకులు ఇప్పుడు ఏమయ్యారు” అంటూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రశ్నించారు.

అంతకు ముందు ఎన్టీఆర్ జిల్లా ప్రసాదంపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఉద్యోగాల హామీ ఇచ్చారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో కంపెనీలు వెనక్కి తిరిగి వెళ్ళిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు 30 వేల ఉద్యోగలు ఇస్తాను అని హామీ ఇచ్చారన్నారు.

తిరిగి వెళ్ళిన కంపెనీలు వెనక్కి రావడానికి సీఎం చంద్రబాబు క ృషి ఎంతో ఉందన్నారు. చిన్న చిన్న పనులు కూడా వైసీపీ ప్రభుత్వం చేయలేకపోయిందన్నారు. 60 సంవత్సరాల వయసులో పార్టీ పెట్టిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. పేదవాడికి పట్టేడు అన్నం పెట్టాలని 2 రూపాయలకు కిలో బియ్యం పథకం తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. మెగా జాబ్ మేళాకు వచ్చిన 53 కంపెనీలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు సెలెక్ట్ అయిన వ్యక్తులకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సర్టిఫికెట్ పంపిణీ చేశారు.

## ఘనంగా దత్త జయంతి



**ఆసిఫాబాద్,,పల్లె వెలుగు** ఆసిఫా బాద్ జిల్లాకేంద్రంలో శని వారం దత్తజయంతి వేడు కలను ఘనంగా జరుపు కున్నారు. సాయిబాబా ఆల యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. బీజేపీ సీనియర్ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు దంపతులు ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. అనంతరం అలయంలో అన్నదానం నిర్వహించారు.


**జైనూర్:** మండలంలోని సంబాజీగూడలో దత్తజయంతిని శనివారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందరరేగా దత్తాత్రి మందిరంలో పెద్దఎత్తున భక్తులు చేరుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి నారాయణ మహరాజ్ ప్రసంగించారు. దైవ చింతనతోనే మనశ్శాంతి కల్గుతుందన్నారు.

# చెరువుల అభివృద్ధికి కృషిచేయాలి

### బెదిరింపులకు తావులేకుండా సాగునీటి సంఘాలు ఏకగ్రీవం

### ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ

### ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి



**కనిగిరి,పల్లె వెలుగు** కనిగిరి నియోజకవర్గంలో శనివారం జరిగిన నీటి స ంఘాల ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలు, బెదిరిం పులు లేకుండా స్వఛరేదంగా కూటమి బలపరి చిన వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ ఎన్నికలు నిర్వహించినా బెదిరిం పులతో ఏకగ్రీవంగా మార్చుకున్నారని గుర్తుచేశా రు. అలాంటి సంస్క ృతి కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా అధికారుల ఎన్నికలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నీటి సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్‌లకు అభినందనలు తెలిపారు. గెలుపొం దిన వారు చెరువులు అభివ ృద్ధికి క ృషి చేయాలని కోరారు. వారికి తన సంపూర? సహకారం అందిస్తామన్నారు.

నియోజకవర్గంలో 58 సాగు నీటి సంఘాలు ఏకగ్రీవమయ్యా యి. కనిగిరి పెద్దచెరువు కింద తమ్మినేని ప్రసూన నీటి సం ఘం సొసైటీ చైర్మన్‌గా ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. హను మంతునిపాడు మండలంలోని హాజీపురం చెరువు నీటి సం ఘం చైర్మన్‌గా కోటపాటి రమే ష్‌రెడ్డి, వెలిగండ్ల మండలంలోని వెదుళ్ళచెరువు నీటి సంఘం చై ర్మన్‌గా ముక్కు తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గంలోని 58 నీటి సంఘాలకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర బ లపరచిన కూటమి అభ్యర్దులందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన చైర్మన్‌లు ఆయా మం డలపార్టీ నాయకులతో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రను మర్యాదరపూర్వకంగా కలసి క ృత్జ్ఞతలు తెలి పారు.

కాగా ఎలాంటి ఘటనలకు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి కనిగిరి డివిజన్‌లోని 13 మండలాల్లో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ తీరును పర్యవేక్షించారు. గెలు పొందిన వారికి నియామక పత్రాలు అందజే శారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు: కలెక్టర్

**ఆసిఫాబాద్‌రూరల్, పల్లె వెలుగు** విద్యార్థుల సంక్షేమా నికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాకేంద్రం లోని సాంఘికసంక్షేమ బాలురగురు కుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కామన్‌డైట్ ప్రారంభోత్సవానికి ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిందన్నారు. గురుకులాలు, వసతి గ ృహాల్లో చదివే విద్యార్థులకు ఆరోగ్య, పోషకవిలువలు కలిగిన మెనూను ప్రకటించిందన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందించే విధంగా చర్యలు తీసుకుం టామన్నారు.

జిల్లాలోని 110విద్యాసంస్థల్లో ఈ కార్యక్ర మం చేపట్టామన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు గురువులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థు లతో కలిసి భోజనం చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని గిరిజన క్రీడాపాఠశాలలో కామన్‌డైట్ మెనూ కార్యక్ర మాన్ని అటవీశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్ ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జ్యోతీబాపూలే బాలురుగురుకుల పాఠశాలలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో షెడ్యూలు కులాల అభివ ృద్ధి అధికారి సజీవన్, డీడీ రమాదేవి, ఏసీఎంవో ఉద్ధవ్, డీఎస్‌వో మీనారెడ్డి, జీసీడీవో శకుంతల, ఏటీడీవోలు చిరంజీవి, ఖమర్ హుస్సేన్, శ్రీనివాస్, ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు యాదగిరి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.



# విక్కీ ఫౌండేషన్‌ను అభినందించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్

**నంద్యాల ప్రతినిధి :- పల్లె వెలుగు డిసెంబర్ 14** నంద్యాల జిల్లా కోయిలకుంట్లకు చెందిన విక్కీ ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది అనే విషయం అందరికీ తెలిసినదే. 10-12-2024న జరిగిన దురెటనను తలుచుకుంటే ఎంతో బాధాకరంగా అనిపిస్తుంది. జన్మనిచ్చిన మగ శిశువును కాలువ కట్ట వద్ద పారేయడం హ ృదయవిదారక సంఘటన.

ఈ విషయాన్ని గమనించిన విక్కీ ఫౌండేషన్ సభ్యులు చనిపోయిన ఆ శిశువును చూసి, వారి మిత్రులతో కలిసి పద్ధతిగా స్మశానానికి తీసుకెళ్లి సమాధి చేయడం పుణ్యకార్యంగాభావించవచ్చువారి మంచి పనిని ప్రశంసిస్తూ నంద్యాల రాయలసీమ జోన్ ఇన్‌ఛార్జ్ ఎన్.ఎం.డి. ఫయాజ్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ కార్యాలయంలో వారిని సత్కరించివారి టీమ్ సభ్యులకు సర్టిఫికేట్లు అందజేశారు. కోయి ల కుంట్లలో ఎటువంటి సమస్య ఉన్నా తన ద ృష్టికి తీసు కురావాలని కోరారుఇలాంటి మంచి సేవా కార్యక్రమాలను మరెన్నో నిర్వహించికోయిలకుంట్లకే కాకుండా నంద్యాల జిల్లాకూ మంచి పేరు తీసుకురావాలని ఫయాజ్ సూచించారు ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ బాల హజ్ హుస్సేన్ వలిషరీఫ్ ముస్తాకీం తదితరులు పాల్గొన్నారు



# జూపాడుబంగ్లా మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలలో ఏకగ్రీవం



**జూపాడుబంగ్లా డిసెంబర్ 14 పల్లె వెలుగు** జూపాడుబంగ్లా మండలంలోని, కేసీ కెనాల్,డిసికి, తంగడంచ, పారుమంచాల, వీరాపురం చిన్న నీటిపారుదల చెరువులకు సాగునీటి ఎన్నికలు నిర్వహించగా కేసీ కెనాల్ ఎన్నిక అధ్యక్షునిగా పరమేశ్వర్ రెడ్డి, ని ఉపాధ్యక్షునిగా కురువ చంద్ర 12 మంది టీసీలు ఏకగ్రీవంగా టీసీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పారుమంచాల చెరువు ఆరు టీసీలు చైర్మన్గా ఉమామహేశ్వరుడు, ఉపాధ్యక్షుడిగా చిన్న రంగస్వామిని ఎన్నుకున్నారు.వీరాపురం చెరువు ఆరు టీసీల పరిధిలో నలుగురు నామినేషన్ వెయ్యగా అందులో మెజార్టీ టీసీలు అధ్యక్షునిగా ఈదుల మల్లికార్జున్రెడ్డిని, ఉపాధ్యక్షునిగా నాగేంద్ర గౌడ్ ఎన్నుకున్నారు. తంగడంచ చెరువు ఆరు టీసీలు ఆరు మంది నామినేషన్లు తీయగా అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షునిగా ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా మండ్లేము చెరువు ఆరు టీసీల పరిధిలో అధ్యక్షునిగా సురేష్, ఉపాధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . డిక్లరేషన్ ఫారాలను ఎలక్షన్ ఆఫీసర్ ఎంపీడీవో డి గోపిక ృష? అందించడం జరిగింది. ఈ సాగునీటి ఎలక్షన్లలో మమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకున్న టీసి సభ్యులకు మరియు రైతులకు మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అన్నారు. రైతులకు సాగునీటి సమస్యలు రాకుండా మా వంతు క ృషి చేస్తామని తెలిపారు. మమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రైతన్నలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఏ సమస్య అయినా రైతులతో చర్చించి నిర?యం తీసుకుంటామని తెలియజేశారు.సాగునీటి ఎన్నికలకు జూపాడుబంగ్లా ఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరీశ్వర్ రెడ్డి, రవికాంత్, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, పారమంచాల వెంకటరామిరెడ్డి , గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం, రవి కుమార్ యాదవ్, సిబ్బంది విధులు తదితరులు పాల్గొన్నార.

# వివాహ నిచ్చితార్థ కార్యక్రమంనికి మాజీ భూమా బ్రహ్మానందరెడ్డి



**నంద్యాల జిల్లా గోస్పాడు పల్లె వెలుగు డిసెంబర్ 14** ఈరోజు గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు గంగుల వెంకటరెడ్డి గారి కుమార్తె వివాహ నిచ్చితార్థ కార్యక్రమంనికి మరియు శివ గార్డెన్స్ నందు జరిగిన మహానంది మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన డక్క చిన్న మునెన్న గారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన లినంద్యాల నియోజకవర్గ మాజీ %మీూా% భూమా బ్రహ్మానందరెడ్డి

# నంద్యాల నియోజకవర్గంలో సాగునీటి స్థానాలు టీడీపీకి ఏకగ్రీవం

## ఏకగ్రీవమైన సభ్యులను అభినందించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల జిల్లా బ్యూరో :-డిసెంబర్ 15 పల్లె వెలుగ** నంద్యాల నియోజకవర్గంలో జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు టీడీపీకి ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవమైన అధ్యక్షులతో పాటు ఉపాధ్యక్షులను డైరెక్టర్లను , టీసీలు ను టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అభినందించి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గెలుపొందిన అధ్యక్షులు , ఉపాధ్యక్షులు , టిసీలు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , ఎన్ఎండి ఫిరోజ్ , ఎన్ఎండి ఫయాజ్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ వెలేఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా శ్రీ వీరంకి వెంకట గురుమూర్తి



**అమరావతి పల్లె వెలుగు : డిసెంబర్ 14** ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై, డా. ఉండవల్లి శ్రీదేవి గారిని రాజేష్ హైకోర్టు అద్వకేట్, రవి నాయక్, కిరణ్ వల్లూరి శుభాకాంక్షలు తెలియజేశారు

# ఫోన్ పే, గూగుల్ పే వాడుతున్నారా.? జనవరి 1 నుంచి రూల్స్ ఛేంజ్..!




**నంది పత్రిక**

2025లో యూపీఐ లావాదేవీలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్యమైన నోటిఫికేషన్ ను విడుదల చేసింది. కొత్త ఆర్‌బీఐ ద్రవ్య విధానం 2025 జనవరి నుంచి అమల్లోకి రానుంది. యూపీఐ సేవను ఉపయోగించే పబ్లిక్.. ఈ నియమాలను తెలుసుకోవడం అత్యవసరం అనే చెప్పాలి. యూపీఐ లావాదేవీలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన కొత్త నియమాలు, వాటి ద్వారా జరిగే మార్పులను వివరంగా చూద్దాం..

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రకటించిన కొత్త నిబంధనలు డిజిటల్ మనీ లావాదేవీలపై ప్రత్యక్ష ప్రభావం, మార్పును చూపుతాయి. ముందుగా యూపీఐ లావాదేవీ పరిమితుల్లో కొన్ని మార్పులు చోటు చేసుకోనున్నాయి. అంటే జనవరి 1 నుండి %ఖూ×% 123 చెల్లింపు లావాదేవీల్లో పరిమితిని పెంచారు. గతంలో %ఖూ×% చెల్లింపు పరిమితి కేవలం రూ.5,000 కాగా, ఇప్పుడు దానిని రూ.10,000కి పెంచారు. రిజర్వ్ బ్యాంక్ ఈ కొత్త నిబంధనను ప్రకటించినప్పటికీ.. బ్యాంకులు, సర్వీస్ ప్రొవైడర్లు ఈ నిబంధనలను పాటించడానికి, వినియోగదారులకు సేవలను అందించడానికి సమయం ఇచ్చారు. ఈ వ్యవధి డిసెంబర్ 31తో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో జనవరి 1 నుంచి ఈ కొత్త నిబంధనలను అమలు చేయాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ నిర?యించింది. అలాగే, జనవరి 1 నుండి కొత్త యూపీఐ చెల్లింపులు చెల్లింపు లావాదేవీ పరిమితిని అనుసరించాలని బ్యాంకులకు సూచించింది.


జనవరి 1 నుండి యూపీఐ డబ్బు లావాదేవీ పరిమితులు మాత్రమే కాకుండా.. కొన్ని కొత్త నిబంధనలు కూడా అమలులోకి వస్తాయి. దీని ప్రకారం, %ఖూ×% 123 పే ద్వారా చేసే లావాదేవీలకు ఎటువంటి సేవా రుసుమును విధించరు. అంతే కాకుండా ఇంటర్నెట్ సర్వీస్ లేకుండా రెమిటెన్స్ సర్వీస్ కూడా ఉంటుంది. అంటే ఫీచర్ ఫోన్ల ద్వారా ఐవీఆర్%శాా% అంటే ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ నెంబర్‌ను ఉపయోగించి డబ్బు లావాదేవీలు చేయవచ్చు. సో.. మీ ఫోన్ కు ఇంటర్నెట్ ఉండాల్సిన అవసరమే లేదు.

అదే విధంగా జనవరి 1 నుంచి మరో కొత్త నిబంధన అమల్లోకి రానుంది. పాన్ కార్డుతో ఆధార్ కార్డును లింక్ చేయడం తప్పనిసరి. పాన్ కార్డ్‌తో ఆధార్ కార్డ్ లింక్ చేయకపోతే పాన్ కార్డ్ డిజేబుల్ అవుతుంది. ఒకవేళ పాన్ కార్డ్ డిజేబుల్ అయితే, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఎలాంటి సేవలను నిర్వహించడం సాధ్యం కాదు. సో.. ఈ రెండు అంశాలను జాగ్రత్తగా గుర్తుపెట్టుకోండి.

# ప్రశాంతంగా ముగిసిన సాగు నీటి వినియోదారుల సంఘం ఎన్నిక,



**ఆత్మకూరు డిసెంబర్ 14 పల్లె వెలుగు** మండలంలో సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు తహశీల్దార్ రత్న రాధిక తెలిపారు, ఏపీ ఎఫ్ఎంఐఎస్ చట్టం2018 సవరణ చట్టం-4 ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటి సంఘం ఎన్నికలు శనివారం నిర్వహించడం జరిగింది, ఈ ఎన్నికలలో కురుకుంద గ్రామ సాగునీటి వినియోగదారుల సంఘం డబ్ల్యూయుఏ నెంబర్- 1 అధ్యక్షులుగా పోచా మల్లికార్జునరెడ్డి,ఉపాధ్యక్షులుగా పఠాన్ యూసూఫ్, వడ్ల రామాపురం గ్రామ డబ్ల్యూ యు ఏ నెంబర్ -2, అధ్యక్షులుగా కాశిరెడ్డి వెంకటరమణారెడ్డి ఉపాధ్యక్షులుగా మాన్యం పెద్ద లింగస్వామి, వడ్ల రామాపురం గ్రామ డబ్ల్యూయుఏ నెంబర్ -3, అధ్యక్షులుగా సోంపల్లి సుబ్బారెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీరాములు,కురుకుంద గ్రామ డబ్ల్యూయు ఏ నెంబర్ -4, అధ్యక్షులుగా కాసాలి సరస్వతి, ఉపాధ్యక్షులుగా సముద్రాల లక్ష్మీనారాయణ, అమలాపురం గ్రామ డబ్ల్యూ యు ఏ నెంబర్ -2, అధ్యక్షులుగా షేక్ ఇబ్రహీం ఉపాధ్యక్షులుగా ఆవుల చిన్న లింగన్న, కరివేన గ్రామ డబ్ల్యూయు ఏ నెంబర్- 3, అధ్యక్షులుగా సిరిసన గాండ్ల ప్రదీప్, ఉపాధ్యక్షులుగా బత్తుల చిన్న వీరన్న, ఇందిరేశ్వరం గ్రామ డబ్ల్యూయు ఏ నెంబర్ -4, అధ్యక్షులుగా ఏ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా గొల్ల రమేష్ యాదవులు ఎన్నికైనట్లు తహశీల్దార్ తెలిపారు,





# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తూర్పు గోదావరి జిల్లా మాహా సభ విజయవంతం..!

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో:- రాజమండ్రి:- డిసెంబర్ 15 పల్లె వెలుగు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తూర్పు గోదావరి జిల్లా మాహా సభ శనివారం రాజమండ్రిలోని జే.కె.గార్డెన్స్ కళ్యాణ మండపంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టూరిజం, కల్చర్ మరియు సినిమా టోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్, స్థానిక శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి ఉద్యోగులు పాల్గొన్నారు. నంద్యాల జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప, జిల్లా కార్యదర్శి తిరుపాలయ్య, జిల్లా సహా అధ్యక్షులు శ్రీహరి, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ మరియు సభ్యులు ప్రభాకర్, పెన్షనర్ నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు వారి ఆమోదంతో ఎన్నుకోవడం జరిగింది అని, కార్యక్రమంలో మంత్రులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పై ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకెళ్లి, వారికి రావలసిన మధ్యంతర భ ృతి అదేవిధంగా త్వరితగతిన వేతన కమిషన్ ఏర్పాటును, బకాయిలు విడుదలకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. గత ప్రభుత్వంలో మాదిరిగా ఉద్యోగుల పై వేధింపులు ఉండవని ఉద్యోగుల కొరకు వారి ప్రయోజనాల కొరకు పోరాడుతున్న ఏకైక సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అని సూర్యనారాయణ మేదో శక్తితో ప్రభుత్వ కార్యక్రమాలలో కూడా వారి సలహాలు స్వీకరించడం జరుగుతుందని నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప తెలిపారు.



# ఇంధన భద్రత, పొదుపు ప్రతి ఒక్కరి భాధ్యత

### జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

**కడప చీఫ్ బ్యూరో, డిసెంబర్ 14: పల్లె వెలుగు** ఈనెల 14వ తేదీ నుంచి 20 వ తేది వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి గోడపత్రాలు, కరపత్రాలను శనివారం తన క్యాంప్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి విడుదలచేశారు.

ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంధనాన్ని పొదుపు చేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ వారోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. భవిష్యత్తు తరాల కోసము ఇంధన భద్రత, ఇంధన పొదుపు ప్రతి ఒక్కరి భాధ్యత అని తెలియజేశారు.

ఈ కార్యక్రమం పర్యావరణాన్ని కాపాడుకోవడానికి, శక్తిని పొదుపు చేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి, శక్తిని పొదుపు చేయడం జీవితంలో భాగంగా చేసుకోవడానికి ప్రేరణ ఇస్తుందని తెలియజేశారు.

శక్తిని పొదుపు చేయడానికి, శక్తి–తయారు చేసే పరికరాలను ఉపయోగించడం, పునరుద్ధరణ వనరులను ఉపయోగించడం వంటి విధాలుగా ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని తెలియజేశారు.




తదుపరి ఇంధన సామర్థ్యం, పరిరక్షణ ప్రాముఖ్యత, విద్యుత్ ఆదా గురుంచి ప్రజలలో అవగాహన కల్పించుటకు ప్రసంగాలు, ర్యాలీలు మరియు విద్యార్థులలో అవగాహన కల్పించుటకు వ్యాసరచన పెయింటింగ్ పోటీలు మరియు వర్క్ షాప్, వేబినార్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

భవిష్యత్ భావి తరాల వారికి వెలుగులు అందిచడం కొరకు ప్రతి ఒక్కరు బాధ్యతతో విద్యుత్ పొదుపు చేయాలనీ కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమము లో విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ పాల్గొన్నారు.

## గోర్లగుట్ట (ఎం ఐ)ట్యాంక్ నీటి వినియోగ దారుల సంఘం ఎన్నికలు.

### ఏక గ్రీవంగా సంఘం సభ్యుల ఎన్నిక. ఏక గ్రీవంగా సంఘం సభ్యుల ఎన్నికు ఎంపీడీఓ. ఫజుల్ రహమాన్.



**బేతంచెర్ల డిసెంబర్ 14 పల్లె వెలుగు .** బేతంచెర్ల మండలం గోర్ల గుట్ట ఎంఐ ట్యాంక్ నీటి వినియోగ దారుల సంఘం ఎన్నికలు శనివారం ఎలక్షన్ అధికారి బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధికారి ఫజుల్ రహమాన్ సమక్షంలో ఎన్నిక నిర్వహించడం జరిగింది.గోర్లగుట్ట నీటి వినియోగ దారుల సంఘం అధ్యక్షులుగా లింగాల పద్మనాభుడు, ఉపాధ్యక్షులుగా పెద్ది సావిత్రిలను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.డైరక్టర్లుగా ఆలనాగిరెడ్డి,బండికారి ఆదిలక్ష్మి,బొల్లవరం సుబ్బలక్ష్మమ్మ,దాద గారి రాజమ్మ,లను కూడా ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి ఫజుల్ రహమాన్ తెలిపారు.



# రాష్ట్రాల హక్కులు హరిస్తున్న కేంద్రం

### కార్మిక, కర్షక సంఘాల నిరసన

**నంద్యాల ప్రతినిధి :–డిసెంబర్ 14 పల్లె వెలుగు**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధుల వాటాను ఇవ్వకుండా కేంద్రం నుండి అందించాల్సిన సంక్షేమ పథకాల నిధులను కూడా ఇవ్వకుండా కోత విధించి దుర్మార్గమైన విధానాలను అనుసరిస్తుందని రాజ్యాంగానికి వ్యతిరేకంగా అనుకూలమైన ప్రభుత్వాలకు నిధులు ఇస్తూ వ్యతిరేక ప్రభుత్వాల పైన కక్ష సాధింపు చర్యలు చేయడం దుర్మార్గమని సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వరకు ప్లకార్డులు చేతపట్టుకుని అనంతరం జనరల్ ఆసుపత్రి వద్ద నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహ నాయక్ వీరితో పాటు రైతు కార్మిక సంఘాల నాయకులు తోటమద్దులు, లక్ష్మణ్, వేన్న బాల వెంకటేష్, రామేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సుబ్బరాయుడు లతోపాటు మరికొంతమంది పాల్గొనడం జరిగింది.







అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అనుకూలమైన ప్రభుత్వాలకు నిధులను కేటాయిస్తూ వ్యతిరేక ప్రభుత్వాలను విస్మరిస్తూ రాష్ట్రాల హక్కుల నారిస్తూ ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తూ ఆ రాష్ట్రాలలోని ప్రజల పైన కక్ష సాధింపు చర్యలు చేపట్టడం దుర్మార్గమని అక్షరాస్యతలో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిన కేరళ సిపిఎం లెఫ్ట్ ప్రభుత్వం కు రావాల్సిన నిధులను విడుదల చేయడం లేదని ఆ రాష్ట్రానికి రావాల్సిన జీఎస్టీ నిధులను తిరిగి చెల్లించడం లేదని కేంద్రం నుంచి రావాల్సిన వాటాను కూడా ఇవ్వకుండా ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని దేశానికి ఆదర్శంగా నిలుస్తూ పరిపాలనలో మిగిలిన రాష్ట్రాల కంటే బేశుగ్గా అందిస్తున్న రాష్ట్రం పైన కుట్రపూరితంగా విషం కమ్ముతోందని ఇది రాజ్యాంగ ఉల్లంగనేనని ఇప్పటికైనా కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన వాటాను ఇవ్వాలని అదేవిధంగా మిగిలిన రాష్ట్రాల హక్కులను హరించకుండా కేంద్రం అన్ని రాష్ట్రాల పైన పెత్తనం తగ్గించుకోవాలని వ్యతిరేకమైన ప్రభుత్వాలపైన ఇబ్బందుల గురిచేసి అక్కడ ఉన్న రాజకీయ పార్టీల పైన నాయకుల పైన సిబిఐ ఈడి లాంటి వాటిని ఉపయోగించి తన వైపు తిప్పుకోవడం దుర్మార్గమని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని లేకుంటే అన్ని రాష్ట్రాలలోని ప్రజలు రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెగల్చివేస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి వెంకట లింగం జైలాన్ రత్తమయ్య రామయ్య కరిముల్లా సురేషు మద్దిలేటి రామక ృష?పాల్గొనడం జరిగింది

## ప్రేమతత్వమే క్రీస్తు సందేశం: కమిషనర్

### నగరపాలక కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





**కర్నూలు పల్లె వెలుగు** ....ప్రేమతత్వమే క్రీస్తు సందేశమని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బందిచే ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు, కమిషనర్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ముందుగా సిలొహు చర్చి పాస్టర్ అష్కనాజ్ వాక్య సందేశమిచ్చి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, క్యాండిల్స్ వెలిగించి క్రీస్తు జననాన్ని గుర్తు చేసుకున్నారు. అలాగే కమిషనర్ ఉద్యోగులకు ముందొస్తు క్రీస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ తోటి వారిని ప్రేమించడమే యేసు క్రీస్తు లోకానికి చూపిన మార్గమని, శాంతి, సమానత్వం కోసం ఏసు క్రీస్తు చెప్పిన బోధనలను ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. క్రీస్తు దీవెనలతో నగర ప్రజలు సుఖ సంతోషములతో ఆయురారోగ్యములతో జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓలు ఇశ్రాయోలు, జునైద్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ శేషసాయి, సూపరింటెండెంట్లు స్వర?లత, సుబన్న, రామక్రిష?, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, కార్యదర్శి నాగరాజు, ఇతర సిబ్బంది మురళీ, క ృష?మోహన్, సూరరంగా బాబు, రవి, అంజాద్ బాష, వీరకుమార్, మన్సూర్, రాజు, రాము, అమర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డైనేజీ వ్యవస్థను సమన్వయంతో నిర్వహించాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర





**కర్నూలు పల్లె వెలుగు** ....నగరపాలక ఆయా విభాగాల అధికారులు డ్రైనేజీ వ్యవస్థను సమన్వయంతో నిర్వహించాలని, తద్వారా సంత ృప్తికరమైన సతాలీతాలు పొందవచ్చని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం ఉల్చాల రహదారిలోని నాగేంద్ర నగర్, సిద్దార్థ, అపూర్వ హెూమ్స్, వై.జంక్షన్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించారు. ఆయా కాలనీల ప్రజలతో సమస్యల తెలుసుకుంటూ కలియతిరిగారు. పలు కాలనీల్లో మురుగు కాల్వలకు ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థలో సమస్యలు ఏర్పడకుండా పారిశుద్ధ్య విభాగపు అధికారులు ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకోవాలని, అత్యవసర నిర్మాణాలను ఇంజనీరింగ్, పూడికతీత పనులకు వీలులేని కాలువలపై ఆక్రమణల తొలగింపునకు పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని, ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకోవాలని ఆదేశించారు. వసతుల కల్పనకు అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తూ, జాప్యం లేకుండా అభివ ృద్ధి పనుల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ క్రిష?లత, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, ఏఈ భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**కొత్తపల్లి: డిసెంబర్ 14 పల్లె వెలుగు .**

గ్రామాల్లో ఉన్న ప్రజల సౌలభ్యం కోసం మొబైల్ ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాట్లు చేశామని ఎంపీడీవో దాసరి మేరీ అన్నారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ బయోమెట్రిక్ ఆతెంటికేషన్ ఆధార్ క్యాంపులను గ్రామాల్లో వున్న ప్రజలు విద్యార్థులు ఆధార్ కార్డులో తప్పులు ఒప్పులను సరిదిద్దుకోవడానికి మంచి అవకాశం అని అన్నారు గ్రామంలో మొబైల్ ఆధార్ సెంటర్ ను గ్రామ సచివాలయంలో నిర్వహిస్తారాని వెల్లడించారు ఆధార్ సెంటర్లను గ్రామ సచివాలయంలో ఎదురుపాడు, కొక్కెరంచ,17వ తేదిన, దుద్యాల 18న ,గువ్వలకుంట్లలో 19న , కొత్తపల్లిలో 20వ తేదీలలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు

# నంద్యాల లో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 18వ తేదీన కిసాన్ మేళా"

**నంద్యాల జిల్లా బ్యూరో :–డిసెంబర్ 15 పల్లె వెలుగు** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం" ఆధ్వర్యంలో తే 18.12.2024 ది న ప్రా%శీ%తీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల లో " కిసాన్ మేళా'ను నిర్వహిస్తున్న సందరరేగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, ఏ.డి.ఆర్ సమావేశ భవనం నందు "ప్రెస్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.

లిఈ సమావేశంలో డా. ఎం. జాన్సన్, సహ పరిశోధన సంచాలకులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల మాట్లాడుతూ:

'కిసాన్ మేళ' కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అచ్చెన్నాయుడు , సభా ద్యక్షులుగా శ్రీ పయ్యావుల కేశవ్ , విశిష్ట అతిథులు గా శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ శ్రీ బి.సి. జనార్ధన్ రెడ్డి , మరియు టి. జి. భరత్, శ్రీమతి బైరెడ్డి శబరి వారు పాల్గొంటున్నారని డాక్టర్ ఎం జాన్సన్, సహ పరిశోధన సంచాలకులు పత్రికా ముఖంగా తెలియ జేసారు .లిఈ కార్యక్రమంలో భాగంగా రైతుల కోసం వ్యవసాయ ప్రదర్శన ను వ్యవసాయ అనుబంధ శాఖలు కలసి నిర్వహిస్తున్నట్లు, అలాగే విత్తన, పురుగు మందులు, ఎరువులు మరియు వ్యవ సాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్స్ కంపెని వారు కలసి '70' స్టాల్స్ ను ఏర్పాటు చేస్తు న్నారని, "సేంద్రీయ వ్యవసాయం మరిము ప్రక ృతి వ్యవసాయం" ప్రదర్శనను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో రైతులు 1500 మంది విద్యార్థులు : 300 మంది, ఎన్. జి. ఓ లు, ఎఫ్. పి. వి లు, మరియు నాలుగు జిల్లాల నుండి (నంద్యాల, కర్నూలు అనంతపూర్ పుట్టపర్తి) కె.వి.కె. శాస్త్రవేత్తలు, డాట్ సెంటర్స్ శాస్త్రవేత్తలు పాల్గొంటున్నట్లు తెలియజేశారు. లికావున రైతులు తే 18.12.2024 ది న జరగబోవు "కిసాన్ మేళా" మరియు ' వ్యవసాయ ప్రదర్శన ను సద్వి నియోగం చేసుకొని వ్యవసాయ పరిజ్ఞానాన్ని మరియు ఆధునిక వ్యవసాయ సాంకేతిక లో రైతులు అవగాహన కల్పించుకొని ఈ "కిసాన్ మేళా" ను విజయ వంతం చేయాలని డా. ఎం జాన్సన్, సహ పరిశోధన సంచాలకులు, ఆర్.ఎ.ఆర్. ఎస్. నంద్యాల రైతులను మరియు వ్యవసాయ అనుబంధ శాఖలను కోరారు.




**డాక్టర్ ఏ రామక ృషా?రావు**
**ప్రిన్సిపల్ సైంటిస్ట్ (సస్యరక్షణ)**
**ఆర్.ఎ. ఆర్ .ఎస్**
**నంద్యాల**

**మొబైల్: 98660 21755**

# దొంగతనం కేసును చేదించిన పోలీసులు..... సొమ్ము రికవరీ,



**ఆత్మకూరు డిసెంబర్14 పల్లె వెలుగు**
పట్టణంలోని ఓ ఇంటిలో జరిగిన దొంగతనం కేసును చేదించి దొంగ నుంచి సొమ్మును రికవరీ చేసినట్లు పట్టణ సీఐ రాము తెలిపారు, శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందరరేగా సీఐ రాము మాట్లాడుతూ పట్టణంలో స్వరాజ్ నగర్ లో నివాసం ఉంటున్న ఆదిలక్ష్మి ఇంటికి తాళం వేసి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం తీసి ఇంటిలోని బీరువాలో ఉన్న బంగారు వెండి ఆభరణాలతో పాటు నగదు దొంగలించినట్టు ఆమె ఫిర్యాదు చేశారు, ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరిగిందన్నారు, రోజు రోజుకు దొంగతనాలు పెరగడంతో జిల్లా పోలీస్ బాస్ డీఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాల మేరకు విచారణ మమ్మరం చేశామన్నారు,సీసీ కెమెరాల సహాయంతో సాక్షులను విచారించి దొంగతనం కేసును చేదించడం జరిగిందన్నారు, పట్టణంలోని గరీబ్ నగర కు చెందిన ఖాదర్ బాషా అలియాస్ గుండును అదుపులోకి తీసుకొని విచారి చ్చామన్నారు, అతని వద్ద నుంచి నాలుగు బంగారు ఉంగరాలు, రెండు జతల బంగారు కమ్మలు, బంగారు చైన్ ఒక జత వెండి పట్టీలు, ఒకస్కూటీ,మొత్తం,1,45,000/- విలువ గల



ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు, ఎంతో చేత చక్కగా దొంగతనం కేసును చేదించిన సీఐ రాము,, ఎస్సైలు హుస్సేన్ భాష, వెంకట నారాయణరెడ్డి, ఏ ఎస్ ఐ సంజీవుడు,, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ బాలక ృష?,,మౌలాలి,, లక్ష్మణ్,, మదర్ సాహెబ్, శివ రాముడు రవికుమార్ లను డీఎస్పీ రామాంజి నాయక్ అభినందించారు,

# గుండెపోటుతో తలారి మృతి



**కొత్తపల్లి: డిసెంబర్ 14 పల్లె వెలుగు** గుండెపోటుతో ఓ తలారి మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే మండలంలోని ఎదురుపాడు గ్రామానికి చెందిన నేరెడు సవారయ్య(74) కొన్నేళ్లుగా కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతున్నాడు. దీంతో శుక్రవారం రాత్రి ఉన్నట్టుండి గుండెపోటు రావడంతో ఇంట్లోనే మ ృత్యువాత పడ్డాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఉమారాణి శనివారం గ్రామం చేరుకొని మ ృతుడి కుటుంబాన్ని పరామర్శించి మట్టి ఖర్చుల కోసం రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందించారు.

# నందిగామలో రెడ్ షర్ట్ వాలెంట్రీల ర్యాలీ, బహిరంగ సభ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో :-నందిగామ:-డిసెంబర్ 15 పల్లె వెలుగు**
ఎన్టీఆర్ జిల్లా, నందిగామ లో 5 రోజుల పాటు జరిగిన జనసేవా దళ్ శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా నందిగామ లో "రెడ్ షర్ట్"వాలంట్రీల ర్యాలీ, బహిరంగ సభ ద ృశ్యాలులిఈ సభకు సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షత వహించారు.

బహిరంగ సభలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె. రామక ృష? .

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు లిలివేదికపై జాతీయ కార్యవర్గ సభ్యురాలు, అక్కినేని వనజ , జనసేవా దళ్ రాష్ట్ర ఇన్ స్ట్రక్టర్ నార్ల వెంకటేశ్వరరావు ,ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షా,కార్యదర్శులు రాజేంద్ర, లెనిన్ బాబు, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుల్లీ జాన్సన్ బాబు ,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ జి,ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య ఉన్నారు.ధనుంజయ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నంద్యాల




# శ్రీ స్వామి అమ్మ వార్ల దర్శనార్థం అధిక సంఖ్యలో హాజరైన భక్తులు.

## శ్రీ మద్దిలేటీ స్వామి దేవాలయ అభివృద్ధికి 111111 రూపాయలు విరాళం ఇచ్చిన భక్తుడు.



**బేతంచెర్ల డిసెంబర్ 14 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ పరుధిలో వెలసి ఉన్న లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం ప్రముఖ వైష?వ క్షేత్రం లో కొలువై ఉన్న,శ్రీ మద్దిలేటీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ మహా లక్ష్మమ్మ అమ్మ వార్లను సుదూర ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడమైనది. భక్తులు వేకువ జామునుండే గండ దీపాలు, పుట్టు వెంట్రుకలు, తలనీలాల సమర్పణ, అభిషేఖాలు మొదలగు మొక్కులను చెల్లించుకున్నారు. వాటి ద్వారా శ్రీ స్వామి వారిసేవా టికెట్లు, లడ్డు ప్రసాదాలు, రూముల బాడుగలు, తదితరవాటి ద్వారా ఈ శనివారం 4 లక్షల 44 వేల 309 రుపాయలు ఆదాయం సమకూరిందని ఉపకమిషనర్ %ద% ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు తెలిపారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం గద్వాల పట్టణానికి చెందిన ఎం. నవీన్ కుమార్ వారి తాత కీ.శే.లు ఎన్. శాంతన్న,కీ.శే.లు ఎన్. మల్లమ్మల జ్ఞాపకార్థం శ్రీ మద్దిలేటీ స్వామి దేవాలయ అభివ ృద్ధి కొరకు 1 లక్ష 11 వేల 111 రూపాయలు ను ఆలయ ఈఓ.ఎం. రామాంజనేయులుకు అందజేయడం జరిగింది.

# పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన.



**నందికొట్కూరు డిసెంబర్ 14 పల్లె వెలుగు**
నందికొట్కూరు పట్టణంలోని సిఎస్సి స్కూల్ నందు పాఠశాల కు చెందిన పూర్వ విద్యార్థులు అల్వాల శ్రీధర్, నెట్టూరి సతీష్, వేద వ్యాస్, రత్నాకర్, హనుమన్న, రాజు, నోవా, రఫీ, రమణ మిత్ర బ ృందం ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణ ప్రజల రాకతో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శనివారం సిఎస్ఎస్ స్కూల్ పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం నందు కర్నూల్ పట్టణానికి చెందిన శ్రీ చక్ర హాస్పిటల్, అమిలియో హాస్పిటల్, మరియు గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది ఉచిత వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించారు. ఈ శిబిరం నందు వివిధ గ్రామాల మరియు పట్టణ ప్రజలు సుమారుగా 2000 మంది వైద్య సేవలను పొందినట్లు పూర్వ విద్యార్థుల సంఘం అల్వాల శ్రీధర్,నెట్టూరి సతీష్,రత్నాకర్ రమణలు తెలిపారు. వైద్య శిబిరం నందు ఉచిత వైద్య సేవలు వినియోగించుకున్న ప్రజలను చూస్తే ఎంతో సంతోషకరంగా ఉందని, భవిష్యత్తులో మరింతగా ముందుకెళ్లి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించే ప్రజలకు ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తామని వారు వెల్లడించారు.

వైద్య శిబిరం నందు రక్తదానం,రక్త పరీక్షలు, గుండె సంబంధిత వ్యాధులు, పలు రకాలైనవి వ్యాధులకు చికిత్సలు అందించడం జరిగిందన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరం నందు శ్రీ చక్ర హాస్పిటల్ వైద్య సిబ్బంది రామ పకీర, సందీప్, అమిలియో హాస్పిటల్ వైద్య సిబ్బంది విజయవాణి, ఏ మానస, ఓమిని హాస్పిటల్ వైద్య సిబ్బంది సిసిరా, ప్రభుత్వ వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వారి మిత్రబ ృందం సేవా ద ృక్పథంతో రోగులకు దగ్గరుండి వైద్య సేవలు పొందేల చూడడం పట్ల శిబిరం నందు వైద్య సేవలు పొందిన సంతోషం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

# నీటి సంఘం ఎన్నికల్లో అన్నింటా ఏకగ్రీవాలే.



**వెలుగోడు డిసెంబర్ 14పల్లె వెలుగు** వెలుగోడు మండలంలో శనివారం తెలుగు గంగ ,, కేసీ కెనాల్ లకు చెరువులకు జరిగిన సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో అన్నింటిని తెలుగుదేశం పార్టీకి చెందిన మద్దతు దారులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి తహసిల్దార్ శ్రీనివాసులు గౌడ్ తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులు ఎన్నికల అధికారుల నుంచి డిక్లరేషన్ ఫారాలను అందుకున్నారు. వారిలో వెలుగోడు రామసముద్రం చెరువు అధ్యక్షులుగా శ్రీ రెడ్డి శ్రీనివాసరెడ్డి , ఉపాధ్యక్షులుగా జూటూరు శ్రీనివాసులు , ఈదుల చెరువు అధ్యక్షులుగా తెలుగు శ్రీనివాసులు ఉపాధ్యక్షులుగా అబ్దుల్ ఖదీర్ , బోయ రేవుల గ్రామము వీర సముద్రం చెరువు అధ్యక్షులుగా సుద్దమళ్ళ రామక ృష? , ఉపాధ్యక్షులుగా సంగన బోయిన శ్రీనివాసులు , మోత్కూర్ గ్రామ చెవిటి మల్లాలమ్మ చెరువు అధ్యక్షులుగా బోయ పెద్దిరాజు ఉపాధ్యక్షులుగా పోతం విష?వర్ధన్ రెడ్డి , తెలుగు గంగ ప్రాజెక్టు ఒకటవ డిస్ట్రిబ్యూటర్ అధ్యక్షులుగా బిల్లా నాగ శేఖర్ , ఉపాధ్యక్షులుగా రోడ్డా నాగరాజు , రెండవ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ గా ఉదారు వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పలుకూరు మహేంద్రనాథ రెడ్డి , మూడవ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మద్దెల శివశంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గద్వాల చిన్న సత్యాలు , నాలుగవ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ గా ఎన్నం ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా కుళాయి స్వామి , ఐదో డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ గా నార్ల బ్రహ్మానందరెడ్డి ఉపాధ్యక్షులుగా చిన్న నార ప్ప గారి రాంపుల్లయ్య ఆరవ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ గా పి వెంకట్రాంరెడ్డి ఉపాధ్యక్షులుగా గజ్జల వెంకటేశ్వర్లు , కేసీ కెనాల్ 11వ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ గా బన్నూరు రామలింగారెడ్డి ఉపాధ్యక్షులుగా మొగిలి శ్రీరాములు , 12వ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ గా గోకరాజు ఆదినారాయణ రెడ్డి ఉపాధ్యక్షులు పల్లె రామక ృషా?రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులను అన్నారపు శేషి రెడ్డి ఘనంగా సత్కరించి అభినందించారు.



# సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతగా జరిగాయి





**-54 టీసీలకు గాను 47 ఏకగ్రీవం. 3 ఎన్నిక నిర్వహణతో ప్రసిడెంట్, వైస్ ప్రసిడెంట్ల ఎంపిక**

**-కొత్తపల్లి, గువ్వలకుంట్ల టీసీలలో ప్రసిడెంట్, వైస్ ప్రసిడెంట్ల ఎన్నిక వాయిదా**

**కొత్తపల్లి: డిసెంబర్ 14 పల్లె వెలుగు**
మండలంలో శనివారం జరిగిన సాగునీటి సంఘాలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఉమారాణి, మహేష్, జూబేర్, సాగర్, మేరి. సువశ్చలల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ జరిగింది. పోలింగ్ బూత్ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్ఐ కేశవలు పటిష్ట భద్రత చేపట్టారు. మండలంలో మొత్తం 54 టీసీ(టెరిటోరియల్ కాన్స్టాయన్స్) లకు ఎన్నికలు జరుపగా 47 ఏకగ్రీవం కాగా 3 కు ఓటింగ్ నిర్వహించారు. మరో 4 టీసీలకు నామినేషన్లు రాకపోవడంతో ఎన్నికలు వాయిద పడ్డాయి. ఇందులో గోకవరం డబ్ల్యూయుఎ-6లో ప్రసిడెంట్గా తోళ్ల షెమి ఉల్లా. వైస్ ప్రసిడెండ్గా కట్టుబడి నూర్ అహమ్మద్లు, ఈర్ల ట్యాంకు శివపురంకు ప్రసిడెంట్గా ప్రసిడెంట్లు ఎం. శ్రీనివాసులు, వైస్ ప్రసిడెంట్లు ఎస్.షఫీ ఉల్లా, గోకవరం పరిధిలోని మల్లెలమ్మ ట్యాంకుకు పోచ రమణారెడ్డి, వైస్ ప్రసిడెంట్ బి.వి.శివారెడ్డిలు, మొండి కట్ట ట్యాంకుకు ప్రసిడెంట్ చిమ్మె చంద్రబాబు, వైస్ ప్రసిడెంట్ మాడుగుల శేఖర్ లు ఎన్నికయ్యారు.కొత్తపల్లి, గువ్వలకుంట్లలో ఎన్నికలు వాయిదా. శివభాష్యం సాగర్ ప్రాజెక్ట్ పరిధిలో కొత్తపల్లి, గువ్వలకుంట్ల గ్రామాల పరిధిలో మూడు వాటర్ యూజర్స్ అసోషియేషన్ (డబ్ల్యూయుఏ) క్రింద 24 టీసీలు ఉన్నాయి. గువ్వలకుంట్లలో 12 టీసీలలో ఎంపీ బైరెడ్డి శబరి వర్గీయులు 6. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య వర్గీలు 6 టీసీలలో గెలుచుకోగా మధ్యాహ్నం జరగాల్సిన ప్రసిడెంట్, వైస్ ప్రసిడెంట్ ఎన్నికల కోరంలేక వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి సువశ్చల తెలిపారు. అదేవిదంగా కొత్తపల్లిలో 12 టీసీలు ఉండగా 8 ఏకగ్రీవం కాగా 4 కి ఎన్నికలు జరగలేదు. ప్రసిడెంట్, వైస్ ప్రసిడెంట్ ఎన్నిక వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి మేరి తెలిపారు.



## నీటి సంఘం అధ్యక్షులుగా సంగిరెడ్డి నాగేశ్వరరెడ్డి ఉపాధ్యక్షులుగా లక్క ఆనందరావు



**సిరివెళ్ల పల్లె వెలుగు డిసెంబర్ 14.**
శిరివెళ్ల :- మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో జరిగినటువంటి నీటి సంఘం ఎన్నికల్లో సంగిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి ప్రెసిడెంట్ గా ఎన్నిక అయినట్లు డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు.

అలాగే వైస్ ప్రెసిడెంట్ గా లక్క ఆనందరావు ఎన్నికైనట్లు పేర్కొన్నారు.కేసీ కెనాల్ డబ్ల్యు యు ఏ 28 నెంబర్ పరిధిలోని నీటి వినియోగదారుల అసోసియేషన్ అధ్యక్షులుగా సంగిరెడ్డి నాగేశ్వర్రెడ్డి ఎన్నిక కావడం పట్ల గోవిందపల్లి, కామినేని పల్లె ,శిరివెళ్ల, కోటపాడు, వీరారెడ్డి పల్లె తదితర గ్రామాల ప్రజలు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. కామినేని పల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శిరిగిరి రాంభూపాల్ రెడ్డి,మాజి ఉప సర్పంచ్ బ్రదర్ లక్క అనిల్ కుమార్, డీలర్ చలమయ్య ఇతర నాయకులు ప్రముఖులు, రైతులు నీటి సంఘం ప్రెసిడెంట్ గా ఎన్నికైన నాగేశ్వర్ రెడ్డి గారిని లక్క ఆనందరావును ఘనంగా సన్మానం చేశారు. ఎన్నికైన ప్రెసిడెంట్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అవకాశం కల్పించిన రైతన్నలకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ గారికి భార్గవ్ రామ్ గారికి భూమ జగత్ విఖ్యాత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బానీ.



**నందికొట్కూరు డిసెంబర్ 14 పల్లె వెలుగు**
నందికొట్కూరు పట్టణంలో శనివారం సూర్యనారాయణ కళ్యాణ మండపం నందు దేశెట్టి శ్రీనివాసులు సోదరుడు దేశెట్టి శివసుబ్బయ్య కుమార్తె వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఎంగేజ్మెంట్ వేడుకలకు మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులకు మున్సిపల్ వైస్ చైర్మన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ దిశెట్టి సుమలత, సోషల్ మీడియా ప్రతినిధి పసుల శ్రీనివాస్ నాయుడు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## రావు బహదూర్ బిపి. శేషా రెడ్డి వర్ధంతి.

**బేతంచెర్ల డిసెంబర్ 14 పల్లె వెలుగు**
బేతంచెర్ల మండల ప్రజలకు విద్యా, వైద్యం, దేవాలయాల పునః నిర్మాణం,కళ్యాణ మండపం,రీడింగ్ రూమ్( లైబ్రరి ) గ్రామాలకు రోడ్లు,పశువుల ఆస్పత్రి మొదలగు ఎన్నెన్నో ప్రజావసరాలను గుర్తించిన మహా దాత రావు బహదూర్ బిపి. శేషారెడ్డి 51 వవర్ధంతి సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రభుత్వ ఐటిఐ కళాశాల అధ్యాపక బ ృందం ఆధ్వర్యంలో శనివారం నాడు శేషారెడ్డి ఉన్నత పాఠశాల ఆవరణలో, గతంలో ఏర్పారు చేసిన కాంస్య విగ్రహానికి గజ మాల వేసి ఆయన చిత్ర పఠానికి పూల మాల వేసి ఘనం ఆయన చేసిన సేవలను స్మరించు కొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.



## మహానంది మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం





**మహానంది డిసెంబర్ 14 (నంది పత్రిక):-**
మహానంది మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు జరిగిన అన్నిచోట్ల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మహానంది

తహసిల్దార్ పి.రమాదేవి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో గాజులపల్లె,తిమ్మాపురం,బుక్కాపురం,గోపవరం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలలో

సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి అన్నారు.మండలంలో 4 చెరువులకు,5 తెలుగుగంగ ప్రాజెక్టుకు సాగునీటి వినియోగదారుల సంఘంకు ఎన్నికలు నిర్వహించగా అన్నిచోట్ల ప్రాదేశిక సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారని అన్నారు.తమడపల్లె ఇంజవాని చెరువుకు మలికిరెడ్డి వెంకట మహేశ్వరరెడ్డి అధ్యక్షుడుగా,దేవరశెట్టి సుబ్బయ్య ఉపాధ్యక్షుడుగా,

**గోపవరం భైరవాణి చెరువుకు**

**చైర్మన్ కశెట్టి శ్రీనివాసులు,ఉపాధ్యక్షుడుగా గంగసాని బాల వెంకటరెడ్డి,**

గాజులపల్లి గ్రామంలోని అంకిరెడ్డి చెరువు అధ్యక్షుడిగా సర్వ పుల్లయ్య,ఉపాధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి, బసవాపురం పెద్ద,చిన్న చెరువుకు అధ్యక్షుడిగా ఎం.అమీర్ భాష ,ఉపాధ్యక్షుడిగా తోట చిన్న వెంకటసుబ్బయ్యల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలుగంగ ప్రాజెక్టు క్రింద బ్లాక్ లకు ఎన్నికల నిర్వహించగా

టీజీటీ డబ్ల్యూయూఏ 15 బుక్కాపురం కు 1 బి.హరి ప్రసాద్ రెడ్డి అధ్యక్షుడిగా,ఉపాధ్యక్షుడిగా ఈర్ల రామచంద్రుడు, టీజీపీ డబ్లూయుఏ 16 బుక్కాపురం 2 కు గుడ్డేటి నాగరాజు అధ్యక్షుడిగా,దూదేకుల శివమౌళి ఉపాధ్యక్షుడిగా,డబ్ల్యూయూఏ

17 కు కొండబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షులుగా నల్లారెడ్డి గారి మంజులాదేవి ఉపాధ్యక్షులుగా,డబ్ల్యూయూఏ 18 గోపవరం 1 కు చింతం క్రాంతి కుమార్,ఉపాధ్యక్షులుగా నంద్యాల వీరశేఖర్ రెడ్డి,డబ్ల్యూయూఏ 19 కు గోపవరం 2 కు సి.అశోక్ కుమార్ రెడ్డి అధ్యక్షునిగా,ఉపాధ్యక్షులుగా బీ మహేశ్వరుడు ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలకు,రైతులకు, పగడ్బందీగా ఎన్నికల నిర్వహించిన పోలింగ్ అధికారులకు ఆమె క ృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి సంఘం ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు

## సాగునీటి సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులను
# ఘనంగా సత్కరించిన టీడీపీ నాయకులు





**మహానంది డిసెంబర్ 14 పల్లె వెలుగు**
మహానంది మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.టీజీటీ డబ్ల్యూయూఏ 16 గుడ్డేటి నాగరాజు అధ్యక్షుడు ,ఉపాధ్యక్షుడు దూదేకుల శివమౌళి,టీజీటీ డబ్ల్యూయుఏ 15 అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఈ.రామచంద్రుడుని టిడిపి మండలా ధ్యక్షుడు ఉల్లి మధు,టిడిపి మండల క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు నరాల మౌలిశ్వర్ రెడ్డి,కాకర్ల శివ బాలుడు టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ నాగభూపాల్ రెడ్డి,వెంకటరంగయ్య,పోలిశెట్టి పుల్లయ్య, గడ్డం నాగపుల్లయ్య,మారెడ్డి సుబ్రహ్మణ్యం టిడిపి నాయ కులు,తదితరులు ఘనంగా సన్మానిం చారు.రైతుల అభ్యున్నతికి క ృషి చేయాలని కోరారు.మరియు ఆయా గ్రామాలలో సాగునీటి సంఘం ఎన్నికలలో ఏకగ్రీ వంగా ఎన్నికైన అధ్యక్షులు,ఉపాధ్యక్షులను, మెంబర్లను ఆయా గ్రామాల టిడిపి నాయకులు,రైతులు,పలువురు అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాములపాడు మండలంలో
# సాగునీటి సంఘాల ఎన్నికలలో ఏకగ్రీవం



**పాములపాడు డిసెంబర్ 14 పల్లె వెలుగు**
:పాములపాడు మండలంలోని, వాడాల, మద్దూరు, వేంపెంట, పాములపాడు భారీ సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా రైతులు టీసీలను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, వాళ్ళందరూ కలిసి చైర్మన్, వైస్ చైర్మన్ లను ఎన్నుకున్నట్టు కేసి.కెనాల్ డీఈఈ-ఎన్.ప్రసాదరావు తెలియజేశారు. పాములపాడు సాగునీటి సంఘానికి సంబంధించి 12 మంది టీసీ లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, వాళ్ళందరూ కలిసి చైర్మన్ గా తుమ్మలూరు పి.చిన్న గోకారి, వైస్ చైర్మన్ గా పాములపాడు కురువ. వెంకటేశ్వర్లు లను ఎన్నుకోవడం జరిగింది. వీరందరికీ డిక్లరేషన్ ఫారాలను అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్- ఎం.గాయత్రి అందించడం జరిగింది. పాములపాడు మండలంలోని నాలుగు భారీ సాగునీటి సంఘాల ఎన్నికలకు ఆత్మకూరు రూరల్ సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై-కే.సురేష్ బాబు లు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, పర్యవేక్షించారు. పాములపాడు భారీ సాగునీటి సంఘం ఎన్నికలలో కేసీ.కెనాల్ వర్క్ ఇన్స్పెక్టర్- జె.నాగేశ్వరుడు, ఏఎస్ఐ-సి. ఏసయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎస్. అల్లాబకాష్, వీఆర్వోలు ఎస్. కలిముల్లా, ఎన్.రాముడు, వై. శివన్న, పి వోలుగా-డి.పక్కిరయ్య, సిహెచ్.మహేశ్వరి, జి. సాయికుమార్, జి.మధు క ృష?, జి.శిరీష, పి.సుధాకర్, పి.ప్రేమ్ కుమార్, జి.గాయత్రి, విజయ్, అశోక్ రెడ్డి, శ్రీలక్ష్మి, శ్వేతా రాణి, తదితర సిబ్బంది విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు, వీఆర్వోలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామ సేవకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## లోక్ అదాలత్‌లో 176 నగరపాలక కేసులు పరిష్కారం



**కర్నూలు పల్లె వెలుగు** ...జాతీయ లోక్ అదాలత్‌లో నగరపాలక రెవెన్యూ విభాగానికి సంబంధించి 176 కేసులు పరిష్కారం అయ్యాయి. వివిధ పన్నులకు సంబంధించి వాణిజ్య దుకాణాలకు నగరపాలక అధికారులు గత నెల 20వ తేదీ నుండి ఈ నెల 14 వరకు మొత్తం 1459 నోటీసులు జారీ చేయగా, వాటిలో 176 కేసులకు శనివారం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో పరిష్కారం లభించాయి. కార్యక్రమంలో ఆర్ఓలు ఇశ్రాయోలు, జునైద్, ఆర్ఐలు, ప్రత్యేక అధికారులు, అడ్మిన్లు, తదితరులు పాల్గొన్నారు.



## నీటి సంఘం అధ్యక్షులుగ చిలకల రాంపుల్లయ్య



**శిరివెళ్ల. పల్లె వెలుగు** మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన చిలకల రాంపుల్లయ్య నీటి సంఘం అధ్యక్షునిగా ఎన్నిక అయినట్లు తాసిల్దార్ పుష్పకుమారి తెలిపారు.

వీరారెడ్డి పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలలో యర్రగుంట్ల వెంకటాపురం వీరారెడ్డిపల్లి, కోటపాడు కామినేనిపల్లె తదితర గ్రామాల పరిధిలోని కేసీ కెనాల్ డబ్ల్యూ యు ఏ 30 నెంబర్ పరిధిలోని నీటి వినియోగదారుల సంఘం ప్రెసిడెంట్ గా చిలకల రాంపుల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తాసిల్దార్ పేర్కొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు రాంపుల్లయ్యను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏక గ్రీవంగా ఎన్నిక కావడానికి అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి , భార్గవ రామ్,గారికి భూమా విఖ్యాత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భూమా నాగిరెడ్డి శిష్యుడిగా తనకు నేడు సాగునీటి సంఘం అధ్యక్షునిగా అవకాశం కల్పించారని ఈ సందర్భంగా భూమా కుటుంబానికి చిలకల రాంపుల్లయ్య కుటుంబానికి ఉన్నటువంటి రాజకీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## ఆధార్ కేంద్రాలను స్వదివినియోగం చేసుకోవాలి. ఎంపీడీవో గోపికృష?



**జూపాడుబంగ్లా డిసెంబర్ 14 పల్లె వెలుగు** ప్రజల సౌలభ్యం కోసం గ్రామంలో గ్రామ సచివాలయంలోని మొబైల్ ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపిక ృష? మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఆధార్ కార్డ్ అప్ డేటాను వేగవంతం చేయాలని సూచించారు . మెరుగ్గా సేవలు అందించేందుకు ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాల సేవలు స్వదివినియోగం చేసుకోవాలని తెలిపారు.సచివాలయ పరిధిలోని విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు నిర?యించిన తేదీల్లో ఆధార్ కేంద్రంలో పుట్టిన తేదీ,చిరునామా,ఫోన్ నెంబర్, అప్డేట్లను చేసుకొనుటకు సరైన ఒరిజినల్ పత్రాలను తీసుకొని రావాలన్నారు. ఆధార్ కేంద్రాలు జూపాడుబంగ్లా లో తుడిచెర్ల గ్రామంలో యు పిపిస్కూల్, హనుమాన్ నగర్ లొ17 తేదీల్లో, పారుమంచాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్లో18 తేదీన, 80 బన్నూరు గ్రామంలో సచివాలయం నందు19 తేదీన, తాటిపాడు గ్రామ సచివాలయం నందు 20 తేదీన ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో డి. గోపిక ృష? తెలిపారు .

# సుప్రీం కోర్టు చారిత్రాత్మక నిర్ణయం పై హర్షం వెలిబుచ్చిన నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ





**నంద్యాల ప్రతినిధి :పల్లె వెలుగు డిసెంబర్ 14**

చీఫ్ జస్టిస్ అఫ్ ఇండియా జస్టిస్ సంజీవ్ ఖన్నా నేత ృత్వం లోని ముగ్గురు జడ్జిల సుప్రీం కోర్టు బెంచ్ చారిత్రాత్మకమైన తీర్పు ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది ఈ బెంచ్ లో జస్టిస్ పీవీ సంజయ్ కుమార్ జస్టిస్ కేవీ విశ్వనాథన్ ఉన్నారు 1991 లో పార్లమెంట్ చేసిన ప్లేసెస్ అఫ్ వర్షిప్ యాక్ట్ పై ఒక నెల రోజుల్లో తమ అభిప్రాయాన్ని తెలపాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందిదేశం లోని ఏ మజీద్ మందిర్ ల మీద కోర్టుల్లో విచారణలు జరపొద్దని తీర్పు లు ఇవ్వొద్దని సర్వే లు చేయొద్దని కింది కోర్టులను ఆదేశించింది.జ్ఞాన్ వ్యాపి మధుర సంభల్ అజ్మీర్ దర్గాల పై ఎలాంటి విచారణ సర్వే లు చేయొద్దని ఉత్తర్వులను జారీ చేసింది.ఈ చారిత్రాత్మకమైన సాహసోపేతమైన నిర?యం వల్ల దేశం లో హిందూ ముస్లిం మజీద్ మందిర్ వివాదాలకు ఫుల్ స్టాఫ్ పడి శాంతి భద్రతలు నియంత్రణ లోకి రానున్నాయిఆర్టికల్ 141ప్రకారం సుప్రీం తీర్పు ను దేశం లోని అన్ని కోర్టులు ప్రభుత్వ యంత్రాంగం పాటించాలి. తప్పనిసరిగా అమలు చేయాలిమందిర్ మస్జిద్ అంటూ గొడవలు స ృష్టించి రాజకీయ లబ్ది పొంద గోరే వారికి ఈ తీర్పు చెంపపెట్టు లాంటిది

దేశం లో అభివ ృద్ధిని శాంతిని మత సామరస్యాన్ని సోదర భావాన్ని, కోరుకునే వారికి ఇది శుభ వార్త అని సుప్రీంకోర్టు నిర?యాన్ని స్వాగతిస్తూహర్షం వెలిబుచ్చారు.

వారు మాట్లాడుతూ ఏ దేశంలో అయినా మైనార్టీ ప్రజల మీద జరిగే అఘాయిత్యాలు దౌర్జన్యాలు ఆ దేశ అభివ ృద్ధికి ఎప్పుడూ పాటుపడవు ఎక్కడైతే శాంతి విరాజిల్లుతుందో ఆ దేశం అభివ ృద్ధి పథం వైపు నడుస్తుంది. కాబట్టి కుల, మతాలకు అతీతంగా దేశ ప్రజలంతా సోదర భావంతో మెలుగుతూ



భారతదేశ అభివ ృద్ధిలో తోడ్పడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది గౌరవ అధ్యక్షులు అబులైస్, కో కన్వీనర్ సద్దాం హుస్సేన్ అబ్దుల్ సుభాన్ ట్రెజరర్ ఆడిటర్ బాషా మీడియా ప్రతినిధి ఉస్మాన్ జాకీర్ ఇన్సాఫ్ బాబా ఫక ృద్దీన్ మునీర్ అహ్మద్ ఖాదర్ బాషా లెక్చరర్ నూర్ అహ్మద్ కమల్ బాషా మొదలగు వారు పాల్గొన్నారు

## శ్రీశైల గిరిప్రదక్షిణ

**శ్రీశైలం డిసెంబర్ 14పల్లె వెలుగు** ( 14.12.2024) సాయంకాలం పౌర?మి ఘడియలు రావడంతో దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నది.

ఈ రోజు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది.

ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగాసాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్దిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది.

రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది.



శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది.

గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది.

# సాగునీటి సంఘాల ఎన్నికల్లో టిడిపి మద్దతు దారుల విజయకేతనం

### తెలుగు గంగ ఉపకాలవ 21 అధ్యక్షులుగా బాల పుల్లారెడ్డి ఎన్నిక

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 14పల్లె వెలుగు** సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెలుగంగ ఉపకాలువ డబ్ల్యూ ఏ 21 అధ్యక్షులుగా బాల పుల్లారెడ్డి ఉపాధ్యక్షులుగా,బారెడ్డి వీరారెడ్డి, టీసీలుగా నంద్యాల చిన్న ఓబుల్ రెడ్డి,,మీరం సాహెబ్, సాంబశివారెడ్డి పల్లె రోశి రెడ్డి,వీరారెడ్డి,బాల పుల్లారెడ్డి,చంద్రనారాయణరెడ్డి, నాగేశ్వర్ రెడ్డిలు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను టిడిపి నాయకులు రైతులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్షులు బాల పుల్లారెడ్డి, బారెడ్డి వీరారెడ్డి లు మాట్లాడుతూ ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ టిడిపి నేతలు భార్గవ్ రామ్ నాయుడు, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు



రైతులు తదితరులు పాల్గొన్నారు

# కోట కందుకూరు ఆయకట్టు రైతుల నీటి సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవం

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 14 పల్లె వెలుగు**

వక్కిలేరు వాగు డ్యాం లెఫ్ట్ రైట్ కెనాల్ ఆయకట్టు రైతుల నీటి సంఘం అధ్యక్షులుగా అర్ల నాగమ్మ ఉపాధ్యక్షులుగా చిన్న భోజనం రవీంద్రారెడ్డి. ఎన్నికయ్యారు.

కేసీ కెనాల్ డబ్ల్యూ యు ఏ కేసీ 51.చైర్మన్ గా ఎన్.రామ్మోహన్ రెడ్డి

వైస్ చైర్మన్ గా ఏ హుస్సేన్ వలి ఎన్నికయ్యారు. తెలుగు గంగ డబ్ల్యూ యు ఏ 41 అధ్యక్షులుగా సుద్ధపల్లె .సమీరా

వైస్ ప్రెసిడెంట్ గాజ గూడూరు బిబిఎన్నికయ్యారు.రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా తెలుగు గంగ ఆయకట్టు రైతుల నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం గమనార్హం

ఆళ్లగడ్డ మాజీ జెడ్పిటిసి సుద్ధపల్లె చాంద్ భాషా సతీమణి సమీరా మాట్లాడుతూ

మొదటిసారిగా ఎన్నికలు జరుగుతున్న




తెలుగు గంగ ఆయకట్టు రైతుల నీటి సంఘాలకు కోట కందుకూరు గ్రామం నుంచి అధ్యక్షులుగా నన్ను ఎన్నుకున్నందుకు

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి కి ప్రత్యేక క ృతజ్ఞతలు శుద్ధపల్లి సమీరా తెలిపారు

## తెలుగు గంగ ఉపకాల్వ అధ్యక్షులుగా పత్తి తులసమ్మ



**ఆళ్లగడ్డ ప్రతిని:డిసెంబర్ 14 పల్లె వెలుగు** , తెలుగు గంగా ఉపకాల్వ డబ్ల్యూ ఏ 40 అధ్యక్షులుగా పత్తి తులసమ్మ గెలుపొందారు. ఆళ్లగడ్డ మండల పరిధిలోని మర్రి పల్లె గ్రామంలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో మర్రి పల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ టిడిపి మద్దతు దారులు అధ్యక్షులుగా పత్తి తులసమ్మ,ఉపాధ్యక్షులుగా మీసాల శివుడు, గెలుపొందారు. వీరందరినీ ఎన్నుకున్న టిసి సభ్యులందరికీ ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు.సాగునీటి సంఘాల ఎన్నికల్లో తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ టిడిపి నేతలు భూమా భార్గవ్ రామ్ నాయుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలకు ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపులో పూర్తి సహాయ సహకారాలు అందించిన ఆర్ క ృష్?పురం టిడిపి నాయకులుగోపిరెడ్డి వెంకట శివారెడ్డి, రఘురాం రెడ్డి, ఆళ్లగడ్డ టిడిపి మండల కన్వీనర్ శీలం హరి కుమార్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు, రైతుల శ్రేయస్సుకోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహాయ సహకారాలతో రైతుల అభివ ృద్ధికి పాటుపడుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామ ప్రజలు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నీటి సంఘం అధ్యక్షులుగా కమతం లక్ష్మిరెడ్డి ఉపాధ్యక్షులుగా కోటపాడు బుసిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక.



**సిరివెళ్ల, డిసెంబర్14, పల్లె వెలుగు** మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో నీటి సంఘం ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా కమతం లక్ష్మిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కోటపాడు బూసి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ పేర్కొన్నారు..కేసీ కెనాల్ డబ్ల్యు యు ఏ 29 నెంబర్ పరిధిలోని నీటి వినియోగదారుల కమతం లక్ష్మిరెడ్డి ఉపాధ్యక్షులుగా కోటపాడు భూసిరెడ్డి ఎన్నిక కావడం పట్ల ఎర్రగుంట్ల కోటపాడు తదితర గ్రామాల ప్రజలు రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం సిరివెళ్ల కు చెందిన అభిమానులు ఉల్లి వెంకట సుబ్బయ్య, కొత్తపేట జ క్రియ , అభిమానులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూల మాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కమతం లక్ష్మిరెడ్డి కోటపాడు బుసిరెడ్డి

మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రైతన్నలకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ, భార్గవ్ రామ్, భూమ జగత్ విఖ్యాత రెడ్డి ల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పాలేరు వాగు సమీపంలో రోడ్డు దాటుతూ కనిపించిన చిరుత

### భయాందోళనలో సమీప గ్రామ ప్రజలు,రైతులు



**మహానంది డిసెంబర్ 14 పల్లె వెలుగు** – మహానంది మండలం ఎంసీ.పారం గ్రామం సమీపంలోని పాలేరు వాగు దగ్గర పంట పొలాల్లోకి చిరుత పులి శనివారం రాత్రి రోడ్డు దాటుకుంటూ వెళ్లినట్లు ప్రయాణికులు తెలిపారు. కొందరు భక్తులు మహానంది ఆలయం దర్శనం అనంతరం తిరుగు వెళ్తూ మహానంది బోయిలకుంట్ల మెట్ట రహదారి పాలేరు వాగు సమీపంలో రోడ్డుపై చిరుత ఉండదాన్ని ప్రయాణికులు గమనించి సెలోఫోన్లో వీడియో తీశారు.ఫారం గ్రామ ప్రజలకు సమాచారం అందించారు.గత కొన్ని రోజుల క్రితం మహానంది సమీపంలోని తెలుగుగంగ కాలువ వెంట చిరుత పులి సంచరిస్తూ పంట పొలాల్లోకి వెళ్ళింది.తరచూ చిరుత పులి సంచరిస్తూ ఉండటంతో మహానంది సమీప గ్రామ ప్రజలు,రైతులు భయాందోళనకు గురి అవుతున్నారు.ఫారెస్ట్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)APPin.code:518501 Cell No: 9849499960 9059696959